ఈనాడు
అనకాపల్లి

‘గిరిజన ప్రాంతంలో మీరంతా ఎంత దూరంలో ఉన్నా.. వైద్యులు, సిబ్బంది మీ వద్దకు రావాలి. మంచి వైద్యం అందించాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకే ‘సంజీవని’ తెచ్చాం. ఆదివాసీల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలి. అదే నిజమైన అభివృద్ధి’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అరకులోయ మండలం గన్నెలలో సంజీవని పథకం పైలట్ ప్రాజెక్టు అమలులో భాగంగా ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం స్థానికులతో ముఖాముఖి మాట్లాడారు. ఆరోగ్య రథాలకు జెండా ఊపారు.

ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు, వేదికపై మంత్రులు సత్యకుమార్, సంధ్యారాణి, కలెక్టర్ నిశాంతి, జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్, దొన్నుదొర తదితరులు

ఎంత దూరంలో ఉన్నా.. మీ చెంతనే వైద్యం

- సంజీవనితో అందరికీ ఆరోగ్య సేవలు
- జీవో నం.3కు ప్రత్యామ్నాయం తీసుకొస్తాం
- గన్నెల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు డిజిటల్, పాడేరు - న్యూస్‌టుడే, అరకులోయ/పట్టణం, డుంబ్రిగుడ

■ ‘గిరిజన ప్రాంతాల్లో ఏ కుటుంబమూ పేదరికంలో ఉండకూడదన్నదే మా ఆలోచన. ఇక్కడ ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీవో నంబరు 3 మేమే తీసుకొచ్చాం. గత పాలకులు నిర్లక్ష్యంతో సరిగా వాదించకపోవడంతో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ అంశంపై అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలోనే తీసుకొస్తాం. గిరిజన ప్రాంతంలో ఉపాధి పెరిగేలా అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాం’.

■ **యువతకు నైపుణ్యాభివృద్ధి:** అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగింది. హోంస్టేల ద్వారా ఆతిథ్యం ఇస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుంది. మన ప్రాంతానికి వచ్చే పరిశ్రమల్లో గిరిజన యువతకు ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తాం. వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలన్నదే లక్ష్యం.

❖ అత్యవసర వైద్య సేవలను అందించేందుకు జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్ లైన్ నెట్‌వర్క్ ఉంది. రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్‌స్ట్రక్షన్ మిషన్ తెస్తున్నాం. సికిల్‌సెల్, తలసీమియా బాధితులకు నెలకు రూ.10 వేల చొప్పున పింఛన్ ఇస్తున్నాం. గిరిజన బిడ్డలు దేశంలో అత్యున్నత విద్యాసంస్థల్లో చదవాలి. అందుకే ఐఐటీ మద్రాసుతో ఒప్పందం చేసుకున్నాం. గిరిజన రైతుల తమ ఉత్పత్తులు ప్రపంచస్థాయి బ్రాండ్ సృష్టించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

■ **పిల్లలే మన సంపద:** పాపులేషన్ మేనేజ్‌మెంట్‌లోనూ గిరిజనులు ముందున్నారు. పిల్లలే మన సంపద అనే సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నారు. 2014లో విశాఖ జిల్లాలో ఏర్పాటుచేసిన మెడ్‌టెక్ జోన్ ఇప్పుడు ప్రపంచస్థాయి వైద్య పరికరాలు తయారు చేస్తోంది. కొవిడ్ సమయంలో పెద్దఎత్తున వైద్య పరికరాలు అందించింది. మెడ్‌టెక్ జోన్ ఉత్పత్తులు అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ద్వారా ప్రపంచానికి ఎగుమతి అవుతాయి. త్వరలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో తక్కువ ధరకే మందులిచ్చే జన ఔషధి కేంద్రాలను ప్రారంభిస్తాం. 104 సర్వీసు ద్వారా మీ ఇంటి దగ్గరే 42 రకాల వైద్య పరీక్షలు చేసి మందులిస్తారన్నారు.

గర్భిణి ఆరోగ్య పరిస్థితిపై విజయవాడలోని వైద్య నిపుణులతో వీడియో కాల్ మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

మూడు నెలల్లో సెల్ టవర్లు

జిల్లాలో రోడ్లు, సెల్‌ఫోన్ల సిగ్నల్ కనెక్టివిటీ తక్కువగా ఉంది. ఇప్పుడంతా మొబైల్ ఫోన్ ద్వారానే సేవలన్నీ అందుతున్నాయి. వచ్చే మూడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా సెల్ టవర్లు నిర్మిస్తాం. కొండ ప్రాంతాల్లోని వారికి వైద్య సేవల కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండకూడదన్నదే నా సంకల్పం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సంజీవని కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించాం. గిరిజనులతోపాటు రాష్ట్రంలోని ప్రతి పౌరుడి ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఇంటి వద్దకే ఆరోగ్య ‘సంజీవని’

గిరిజన ప్రాంతంలో ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సంజీవని కార్యక్రమం చేపట్టినట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అరకులోయ మండలం ఆర్‌కే నగర్‌లో సంజీవని లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. డిజిటల్ హెల్త్‌కార్డులు కలిగిన ఓ గర్భిణితోపాటు మరో వ్యక్తితో మాట్లాడారు. సంజీవని ద్వారా చేస్తున్న వైద్యపరీక్షలు, మందులు, ఫాలోఅప్ సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. అనంతరం గన్నెల పీహెచ్‌సీని సందర్శించారు. పీహెచ్‌సీలో సేకరించిన రక్త నమూనాలను డ్రోన్ ద్వారా జీజీహెచ్‌కు తరలింపు ప్రక్రియను పరిశీలించారు. తర్వాత ఓ కుటుంబంతో మాట్లాడి.. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, ఆటోడ్రైవర్ల సేవలో తదితర ప్రభుత్వ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

అరకు కాఫీ రుచి చూస్తూ..

సికిల్‌సెల్ ఎనీమియా బాధిత కుటుంబంతో..

కాఫీ రైతులకు నమూనా చెక్కు అందజేస్తూ..

జలహారతికి అంతా సిద్ధం

పోలవరం కాలువ పనులు పూర్తి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమానికి సంబంధించి నక్కపల్లి మండలంలో నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 14న జలహారతి ఇవ్వాలని తొలుత భావించినా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పనుల్లో జాప్యం చోటుచేసుకోవడం సెప్టెంబరుకు వాయిదా వేసిన విషయం తెలిసిందే.

■ ఆరో ప్యాకేజీలో భాగంగా పాయకరావుపేట నుంచి దార్లపూడి వరకు 24 కిలోమీటర్ల పరిధి ఉంది. ఇందులో నక్కపల్లి మండలంలోనే సగానికిపైగా ఉండటం, చాలా మెరక గ్రామాల మీదుగా కాలువ తవ్వకం జరిగింది. పలు గ్రామాల వద్ద ప్రజల రాకపోకల నిమిత్తం వంతెనలు, పంట కాలువలు నిర్మించారు. జలహారతి తేదీ ప్రకటించినప్పటి నుంచి మిగిలిన పనులను అధికార యంత్రాంగం ఉరుకుల పరుగులతో చేయించింది.

రమణయ్యపేట: ఈ గ్రామం మీదుగా రేబాక, రేవళ్ల, తిరుపతిపాలెం గ్రామాలకు జనం రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ ర.భ.శా. పరిధిలో రోడ్డును దాటాల్సి ఉంది. దీంతో ప్రత్యామ్నాయంగా భారీ పైపులతో పెద్ద వంతెన నిర్మించారు. దీన్ని కేవలం మూడు వారాల్లోనే పూర్తి చేయడం విశేషం. దీనిపై రాకపోకలు మొదలు పెట్టి, పాత రోడ్డును తవ్వేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు.

ముకుందరాజుపేట: ఇక్కడ ఓ వంతెనతో పాటు గెడ్డపై మినీ అక్విడక్టు తరహాలో భారీ మదుము నిర్మిస్తున్నారు. ఇందులో వంతెన నిర్మాణం పూర్తి కాగా.. రెయిలింగ్, అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది. గెడ్డపై కాలువ నిర్మాణం తుది దశకు చేరింది. గెడ్డ నీరు అడుగు భాగం నుంచి వెళ్లేలా, పైనుంచి పోలవరం నీరు వెళ్లనుంది. ముకుందరాజుపేట గ్రామానికి ఇరువైపులా ఇటు జి.జగన్నాథపురం, అటు గుల్లిపాడు మీదుగా రాకపోకలు సాగించడానికి వీలుగా రెండు వంతెనలుండటం విశేషం.

సీతంపాలెం: ఈ గ్రామం నుంచి సీహెచ్‌బీ అగ్రహారం, వెదుళ్లపాలెం మీదుగా జాతీయ రహదారికి చేరుకోడానికి వీలుగా వంతెన అవసరమైంది. దీంతో అధికారులు రెండు నెలల కిందట దీని నిర్మాణం మొదలు పెట్టి ప్రస్తుతం పూర్తి చేశారు. రెయిలింగ్, అప్రోచ్ రోడ్డు పని మిగిలి ఉంది. ఇటీవల కాలం వరకు దీనికి పక్కనే ఉన్న మట్టిరోడ్డుపై నుంచి స్థానికులు రాకపోకలు సాగించారు. ఈ క్రమంలో దీనికి ప్రత్యామ్నాయంగా కాంక్రీటు గెడ్డ మార్గంలో రాకపోకలకు ఏర్పాటు చేసి, మట్టి రోడ్డును తొలగించారు.

కల నిజమాయె!

గోదావరితో జతకట్టనున్న నదులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జిల్లాలో తాండవ, వరహా, శారద నదులకు జలకళ ఉట్టిపడనుంది. కలలోనూ ఊహించని రీతిలో గోదావరి జలాలతో జిల్లాలోని మూడు నదుల సంగమం జరగనుంది. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే అఖండ గోదావరి జలాలను నదుల్లో విడుదలకు రంగం సిద్ధమైంది. పాయకరావుపేట, ఎలమంచిలి, అనకాపల్లి పరిధిలోని భూముల్లో సిరులు పండించేందుకు గోదారి తరలిరానుంది. ఎన్నో ఏళ్ల కల నిజమయ్యే తరుణం వచ్చింది. తాండవ నది నుంచి వచ్చే జలాలు పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లోని సుమారు 30 వేల ఎకరాల్లో పంటలకు సాగుకు దోహదపడనున్నాయి. వరహా, శారదా నదుల నీటితోనూ పంటలు పండిస్తున్నారు. వరుణుడి కరుణ లేకపోతే ఈ నదుల్లో నీటి జాడ ఉండదు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక నదులు ఎండిపోయి ఎడారులను తలపిస్తున్నాయి. సెప్టెంబరు 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను జిల్లాకు విడుదల చేయనున్న విషయం తెలిసిందే. ఎడమ కాలువ నుంచి జిల్లాలోని నదుల్లో నీటి విడుదలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందుకు సంబంధించి కాలువలను సిద్ధం చేస్తున్నారు. తాండవ నదిలోకి వంద క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని భావిస్తున్నారు. ఎడమ కాలువకు తొలి విడతగా 1500 క్యూసెక్కులు విడుదల చేయనున్నారు.

అనుసంధానంగా తవ్విన కాలువ

సీఎం పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

పాయకరావుపేట/ గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి పేటలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే నెల 2న పాయకరావుపేటలోని తాండవ చక్కెర కర్మాగారం వద్ద గోదావరి జలాలకు జలహారతి ఇచ్చేందుకు సీఎం రానున్నారు. తాండవ చక్కెర కర్మాగారం నుంచి నర్సీపట్నం రోడ్డు, 16వ నంబరు జాతీయ రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నారు. తాండవ కూడలి నుంచి సుగర్ ఫ్యాక్టరీ వరకు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. జలహారతి అనంతరం బహిరంగ సభ జరగనుంది. పి.ఎల్.పురం కూడలికి సమీపంలోని 38 ఎకరాల్లో సభా వేదిక, పక్కనే హెలిప్యాడ్ సిద్ధం చేస్తున్నారు. సీఎం అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఇక్కడకు చేరుకుంటారు. అనంతరం జాతీయ రహదారి మీదుగా రోడ్డు మార్గంలో పాయకరావుపేట వస్తారు. జలహారతి అనంతరం సభావేదిక వద్దకు చేరుకుని ప్రసంగిస్తారు. జిల్లా పంచాయతీ అధికారి సందీప్ సహా పలువురు అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవోలు రామలక్ష్మి, రమణ, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు ఏర్పాట్లను పరిశీలించారు.

సభాస్థలి వద్ద ఆర్డీవో రామలక్ష్మితో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

నేడు నీట్ పీజీ ప్రవేశ పరీక్ష

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఆదివారం నీట్ పీజీ ప్రవేశ పరీక్ష (కంప్యూటర్ ఆధార టెస్టు-సీబీటీ) జరగనుంది. విశాఖ నగరంలో మూడు కేంద్రాల్లో జరగనున్న ఈ పరీక్షకు 1,947 మంది హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షకు అభ్యర్థులు అరగంట ముందుగా కేంద్రాలకు రావాలని అధికారులు సూచించారు.

అంతర్జాతీయ యవనికపై చార్వి సత్తా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచ మోడల్-2026 పోటీలో ఆరేళ్ల బాలిక సత్తా చాటింది. బ్యాంకాక్‌లో ఆగస్టు 19 నుంచి 22 వరకు జరిగిన పోటీల్లో వివిధ దేశాల నుంచి 74 మంది పాల్గొనగా అనకాపల్లి కోటవీధికి చెందిన కైచర్ల చార్వి తృతీయ స్థానంలో నిలిచింది. తండ్రి రవికుమార్ స్టీల్ ప్లాంటు ఉద్యోగి. ఆయన కుటుంబంతో ముంబయిలో నివాసం ఉంటున్నారు. అక్కడే చదువుతున్న చార్వి నృత్యంపై ఉన్న ఆసక్తితో మోడలింగ్ వైపు వెళ్లి చిన్న వయసులోనే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడంతో అనకాపల్లికి చెందిన పలువురు అభినందించారు.

ఆయిల్‌పామ్‌పై ఎల్‌నినో పిడుగు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే

పంట దిగుబడులపైనా ఎల్‌నినో ప్రభావం పడింది. వర్షాభావంతో తగినంత నీరు లేకపోవడం, ఆగస్టు నెలాఖరు వచ్చినా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో ఆయిల్‌పామ్ దిగుబడులు తగ్గిపోయి రైతులు, కంపెనీలకు నష్టం వాటిల్లుతోంది. జిల్లాలో ఏకైక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ బుచ్చెయ్యపేట మండలం బంగారుమెట్ట సమీపంలో ఉంది. మాడుగుల, చీడికాడ, బుచ్చెయ్యపేట, చోడవరం, పెందుర్తి, పద్మనాభం, భీమునిపట్నం, రావికమతం, రోలుగుంట, గొలుగొండ తదితర మండలాల్లో ఆయిల్‌పామ్ తోటలు ఎక్కువగా ఉన్నాయి. సుమారు 1500 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. బంగారుమెట్టలోని ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ యాజమాన్యం తమకు కేటాయించిన మండలాల్లో రైతుల నుంచి గెలలను కొనుగోలు చేసి క్రూడాయిల్ తయారు చేస్తోంది. మిగతా మండలాల్లోని రైతులు పండించిన పంట ఇతర జిల్లాల్లోని ఫ్యాక్టరీలకు వెళ్తోంది.

● ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా ఉండి టన్నుకు రూ.23,480 లభిస్తోంది. మూడేళ్లుగా ధరలు స్థిరంగా ఉండి రైతులకు లాభాలు రావడంతో చాలామంది ఆయిల్‌పామ్ తోటలు పెంచుతున్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ఏడాది పొడవునా సమృద్ధిగా నీరు అవసరం. జూన్, జులై నుంచి అక్టోబరు వరకు పంట సీజన్ ఉంటుంది. వేసవిలో కురిసే వర్షాలకు పూత బాగా వచ్చి గెలలు ఉత్పత్తి అవుతాయి. వర్షాకాలంలో సమృద్ధిగా నీరు తీసుకుని గెలలు ఏపుగా పెరగడంతో మంచి దిగుబడులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో వల్ల నీటి కొరత ఏర్పడి దిగుబడులపై ప్రభావం కనిపిస్తోంది.

బంగారుమెట్ట వద్ద ఉన్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ

● బంగారుమెట్టలోని ఫ్యాక్టరీకి ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు పది వేల టన్నుల ఆయిల్‌పామ్ గెలలు వస్తాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 6,300 టన్నులే వచ్చాయి. గతేడాది 15 వేల టన్నుల గెలలు రాగా.. క్రూడాయిల్ తయారు చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడాది పదివేల టన్నుల గానుగాట జరగడమూ కష్టమేనని ఫ్యాక్టరీ వర్గాలు భావిస్తున్నాయి. ఆయిల్‌పామ్ చెట్లకు తగినంత నీరు అందకపోవడంతో పిక్కలో గుజ్జు, నూనె శాతం తగ్గి క్రూడాయిల్ ఉత్పత్తి సరిగా రావడం లేదని ఫ్యాక్టరీ మేనేజరు మోహన్ పేర్కొన్నారు.

● **దిగుబడి తగ్గింది:** ఐదు ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలున్నాయి. సీజన్‌లో ఎకరాకు 12 టన్నుల వరకు పంట దిగుబడి వస్తోంది. గతేడాది 60 టన్నుల గెలలను ఫ్యాక్టరీకి సరఫరా చేశా. ఈ ఏడాది 40 నుంచి 45 టన్నులకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. **- సాయం రఘునాథ్, బంగారుమెట్ట**

సాకారం కానున్న సొంతింటి కల

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రభుత్వ సాయంతో సొంతిల్లు నిర్మించుకోవాలని ఎదురుచూస్తున్న వారికి తీపికబురు. కేంద్రం భారీ ఎత్తున ఇళ్లను రాష్ట్రానికి త్వరలోనే మంజూరు చేయనుంది. ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఓ కల. పేద, మధ్య తరగతి వారికి ప్రభుత్వ సాయం అందితే గూడు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. చాన్నాళ్లుగా ఇళ్ల మంజూరు లేక అనేక మంది అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలనీల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లపై దృష్టిసారించింది. కేంద్రంతోపాటు రాష్ట్రం అదనపు సాయం ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేయించింది. వీటిలో జిల్లాకు సంబంధించి 14 వేల ఇళ్లున్నాయి.

● కాలనీలను మినహాయిస్తే సొంత స్థలాలు ఉన్న వారంతా గృహాలు నిర్మించుకోవాలని చూస్తున్నారు. జిల్లాలో గతేడాది డిసెంబరు వరకు దరఖాస్తులను స్వీకరించారు. వీటిపై గ్రామసభలు పెట్టడంతోపాటు ఆన్‌లైన్ చేసి తుది జాబితా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాల వారీగా వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్రం కేంద్రానికి పంపించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గ్రామీణ 2.0 కింద నాలుగు లక్షల ఇళ్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. వీటి మంజూరు ఉత్తర్వులు సెప్టెంబరు మొదటి వారంలో రానున్నాయి.

జిల్లాలో ఇలా..

నియోజకవర్గం	స్థలం ఉన్నవారు
అనకాపల్లి	1871
ఎలమంచిలి	3006
పాయకరావుపేట	5352
నర్సీపట్నం	2970
చోడవరం	5139
మాడుగుల	4803
పెందుర్తి	530

త్వరలోనే పీఎంఏవై ఇళ్లు మంజూరు

● గతంలో ఇంటి నిర్మాణానికి రూ.1.59 లక్షలు ఇవ్వగా, కూటమి ప్రభుత్వం వివిధ రూపాల్లో కలిపి ఈ మొత్తాన్ని రూ.2.39 లక్షలకు పెంచింది. జిల్లాలో ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులు 45,129 ఉన్నాయి. వీటిలో సొంత స్థలాలున్న వారు 23,671 మంది ఉన్నారు. మిగిలిన 21,458 మందికి ఇళ్లు, స్థలాలు మంజూరు చేయాల్సి ఉంది. వీటిలో ఐదు వేలకు పైగా దరఖాస్తులతో తొలి రెండు స్థానాల్లో పాయకరావుపేట, చోడవరం ఉన్నాయి. అత్యల్పంగా పెందుర్తిలో 530 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాల కేటాయింపు అమలు చేయకపోవడంతో కేంద్రం ఇచ్చే ఇళ్లను స్థలాలున్న వారికి కేటాయించనుంది. తద్వారా జిల్లాలో ఇళ్ల కోసం ఎదురు చేస్తున్న వేలాది మందికి ప్రయోజనం కలగనుంది.

అధికారులకు దరఖాస్తు ఇస్తున్న మహిళ

బోధకులు వచ్చేస్తున్నారు

కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి అర్హుల ఎంపిక పూర్తి

కేజీబీవీలో బోధిస్తున్న ఉపాధ్యాయిని

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఖాళీ పోస్టుల భర్తీకి చివరి అంకం పూర్తయింది. అర్హులను ఎంపిక చేసిన అధికారుల బృందం తుది జాబితా సిద్ధం చేసింది. ఎంపికైన వారంతా కేజీబీవీల్లో చేరనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాలల్లో బాలికలకు ఆరు నుంచి ఇంటర్ వరకు బోధిస్తారు. వసతి, బోధన, భోజనం, ఆటపాటలన్నీ ఒకేచోట ఉంటాయి. సమగ్ర శిక్షా పర్యవేక్షణలో నిర్వహించే ఈ విద్యాలయాల్లో ప్రిన్సిపల్, సీఆర్‌టీ (పాఠశాల), పీజీటీలు (కళాశాల), నాన్‌టీచింగ్ సిబ్బంది ఒప్పంద, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న వారే. వీరిలో కొందరికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం, మరికొందరు వ్యక్తిగత కారణాలతో మానేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో 299 బోధనా సిబ్బంది ఖాళీలు ఏర్పడ్డాయి. వీటిని భర్తీ చేయడానికి వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో 18 ఖాళీలను భర్తీ చేస్తున్నారు. ఇందుకోసం జులై 20 వరకు దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత ఆధారంగా ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించారు. తుది జాబితా ప్రకటించి అందుబాటులో ఉంచారు.

■ ఒక్కో పాఠశాలకు సంబంధించి తెలుగు 1, ఆంగ్లం 2, గణితం 1, భౌతికశాస్త్రం 2, సాంఘికశాస్త్రం 3, వ్యాయామ 4, కళాశాలకు సంబంధించి ఆంగ్లం 2, గణితం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం ఒకటి చొప్పున పోస్టులున్నాయి. జిల్లాలో నాతవరం, రావికమతం, ఎస్.రాయవరం, మాడుగుల, రోలుగుంట, చీడికాడ, నక్కపల్లి, చోడవరం, రాంబిల్లి, దేవరాపల్లి, మాకవరపాలెం, మునగకపాక, కోటవురట్ల, నర్సీపట్నం, గొలుగొండ, కె.కోటపాడు, వి.మాడుగుల, బుచ్చెయ్యపేట, కశింకోట, సబ్బవరం కేజీబీవీల పరిధిలో స్థానికంగా ఉన్న ఖాళీల ఆధారంగా ఎంపికైన నూతన సిబ్బందిని నియమించనున్నారు.

■ నోటిఫికేషన్ నుంచి ఇంటర్వ్యూల వరకు కమిటీ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం చేపట్టాం. ప్రస్తుతం తుది జాబితాను అభ్యంతరాల నిమిత్తం అందుబాటులో ఉంచాం. కమిటీ ఆమోదం తెలిపిన వెంటనే ఎంపికైన వారంతా వారికి కేటాయించిన కేజీబీవీల్లో చేరతారని సమగ్ర శిక్షా ఏపీడీ శ్రీరాములు పేర్కొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా విషాదం
కేజీబీవీ మెరిట్ జాబితా విడుదల
రేపు మంత్రి లోకేశ్ రాక
స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి
8లో

WANTED STAFF
We require the following positions to work at our farm location in Srikakulam District:
★ POULTRY OPERATIONS MANAGER
Min: 3years Exp. in Large scale Desi poultry operations. (Breeding, Hatching, Brooding & Live stock Management)
★ FEED PRODUCTION SUPERVISOR
Min: 3years Exp. in Livestock Feed Procurement, Production & Management.
★ ACCOUNTANT
Min: 1year Relevent Exp. and Handle day to day Accounting and Book Keeping
PLEASE SEND YOUR RESUME ALONG WITH THE EXPERIENCE DETAILS:
JAYA BHUSHAN AGRO INDUSTRIES Pvt. Ltd.
SRIKAKULAM.
e-mail: hr.jbagro@gmail.com
Whats App: 92814 47232 & 92814 47238

కోల్ ఫ్లైయాష్ అమ్మబడును
నక్కపల్లి హెటిరో ప్లాంట్ నందు
కోల్ ఫ్లైయాష్ అమ్మకమునకు కలదు.
ఇది కేవలం ఇటుకల బట్టీలకు మాత్రమే పనిచేయును. కావున కావలసినవారు ఒక్కొక్క టన్ను చొప్పున కొటేషనుకు ఇవ్వవలెను.
కావలసినవారు సంప్రదించవలెను.
Contact: 76750 83555

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
8008709638

(c) eenadu

దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా విషాదం

చెల్లి లలితతో సోదరులు నవీన్, శివప్రసాద్ (వృత్తంలో) (పాతచిత్రం)

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: అన్నదమ్ములిద్దరూ వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఏడువారాల మొక్కు (5వ వారం పూజ) తీర్చుకునే క్రమంలో శనివారం ఉదయం వేకువజామున ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి బయలుదేరి వెళ్లారు. దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా టిప్పర్ లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో తమ్ముడు మృతి చెందగా, అన్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబీకులు, గండేపల్లి ఎస్సై శివనాగబాబు తెలిపిన వివరాలివీ మాడుగుల మండలంలోని ఎ.వీరనారాయణం పంచాయతీ కాగిత గ్రామానికి చెందిన రొబ్బా రమణ, లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కొడుకు నవీన్ దివ్యాంగుడు. రెండో కుమారుడు శివప్రసాద్ (22), కుమార్తె లలిత ఉన్నారు. నవీన్ తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో చేదోడువాదోడుగా ఉంటుండగా.. శివప్రసాద్ డిప్లొమా, లలిత ఇంటర్ చదువు పూర్తి చేశారు. నవీన్, తమ్ముడు శివప్రసాద్(22) ద్విచక్రవాహనంపై వాడపల్లి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకుని తిరిగి వస్తుండగా కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామంలోని బరోడా బ్యాంకు ఎదురుగా వచ్చేసరికి టిప్పర్ బలంగా ఢీ కొట్టింది. ప్రసాద్‌పై నుంచి లారీ ఎక్కగా, నవీన్‌ను కొంతదూరం ఈడ్చుకుపోయింది. ఈ ప్రమాదంలో శివప్రసాద్ (22) అక్కడికక్కడే మృతి చెందగా, నవీన్ చేయి నుజ్జునుజ్జు అయ్యింది. తీవ్ర గాయాలైన నవీన్‌ను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రసాద్‌ను జడ్.రాగంపేట సీహెచ్‌సీకి తరలించినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. లలితకు ఇటీవల నిశ్చితార్థం కావడంతో అందరూ సంతోషంగా ఉన్న సమయంలో ఈ ఘటన జరగడంతో కుటుంబీకులు బోరున విలపించారు.

శరవేగంగా సన్నద్ధత..
బ్యాలెట్ పెట్టెల కొరత

కలెక్టరేట్, న్యూస్‌టుడే

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే వేడి మొదలైంది. బరిలో నిలిచే అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇటీవల పంచాయతీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ముసాయిదా జాబితా విడుదల చేశారు. ఈ నెల 31న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అందరి దృష్టి ఎన్నికలపై పడింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు, సిబ్బంది పోలింగ్ సామగ్రి, వసతులు సమకూర్చుకోవడంలో నిమగ్నమయ్యారు. ఇటీవల పోలింగ్ కేంద్రాల తనిఖీలు సైతం పూర్తి చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి ఎన్నికలు బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తారు. ఇందుకు పెట్టెలు అవసరం. బ్యాలెట్ పెట్టెలు ఏ మండలంలో ఎన్ని అందుబాటులో ఉన్నాయి, వాటిలో ఎన్ని ఉపయోగంలో ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు. కొరత ఏర్పడితే ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావాలా, కొత్తవి తయారు చేయించాలా అన్నే అంశంపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

వేధిస్తున్న బ్యాలెట్ బాక్సుల కొరత

జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం, అడ్డురోడ్డు రెవెన్యూ డివిజన్ల పరిధిలో 24 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 646 గ్రామ పంచాయతీలు, 6,276 వార్డులు, 6,302 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 12,28,246 మంది పల్లె ఓటర్లు ఉన్నారు. జిల్లాలో రెండు విడతలుగా నిర్వహించే పంచాయతీ, మండల, జిల్లా పరిషత్తు ఎన్నికలకు సంబంధించి 8,135 బ్యాలెట్ పెట్టెలు అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు. ప్రస్తుతం 4,590 పెట్టెలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇంకా 4373 పెట్టెలు అవసరమని పంచాయతీ అధికారులు నివేదికలు తయారు చేశారు. పెట్టెల కొరతపై పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్‌కు పంపనున్నారు.

బ్యాలెట్ పెట్టెలు పరిశీలిస్తున్న ఎంపీడీవో ఆశాజ్యోతి

బ్యాలెట్ పెట్టెల వివరాలు ఇలా..

మండలాలు	: 24
గ్రామ పంచాయతీలు	: 646
అవసరమైన బ్యాలెట్ పెట్టెలు	: 8135
అందుబాటులో ఉన్నవి	: 4590
కొరత	: 4373

రేపు మంత్రి లోకేశ్ రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ నెల 31న విశాఖ రానున్నారు. హైదరాబాద్ నుంచి విమానంలో ఉదయం 9 గంటలకు భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 10 గంటలకు ఎండాడ చేరుకుని ఏబీజీ ఆసుపత్రి నిర్మాణ పనులకు జరిగే భూమి పూజలో పాల్గొంటారు. 11.30 గంటలకు ఎండాడ నుంచి బయలుదేరి 11.50 గంటలకు నగరంలోని సిరిపురం కూడలి వద్దకు చేరుకుంటారు. అక్కడ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.20 గంటలకు బయలుదేరి 1.50 గంటలకు ఆనందపురం మండలం, గంభీరం సమీపంలోని ఐఐఎంకు వెళ్తారు. అక్కడ జరిగే కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం 4.30 గంటలకు భోగాపురం విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో విజయవాడ వెళ్తారు.

కొవ్వొత్తులతో సంతాపం తెలుపుతున్న చిన్నారులు

నేపాల్ వరద బాధితులకు సంతాపం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: నేపాల్‌లో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల చిన్నారుల సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలో హ్యాపీకిడ్స్ పాఠశాలలో చిన్నారులు శనివారం వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులు త్వరగా కోలుకుని సాధారణ జీవితానికి తిరిగి రావాలని కొవ్వొత్తులతో సంతాపం తెలిపారు.

డీఈఓ చేతుల మీదుగా బహుమతి అందుకున్న క్రీడాకారులు

జిల్లా ఉత్తమ క్రీడా పాఠశాలగా గుర్తింపు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లాలో ఉత్తమ క్రీడా పాఠశాలగా మాకవరపాలెం జడ్పీహెచ్ పాఠశాల నిలవడం సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు వీటూరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా క్రీడల్లో రాణిస్తున్న పాఠశాలలను ఎంపిక చేయగా 158 పాయింట్లు వచ్చాయన్నారు. డీఈఓ అప్పారావు క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రవిని సత్కరించారని తెలిపారు.

సీఎం ఆదేశించడంతో యంత్రాంగంలో కదలిక

'కల్యాణపులోవ' ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు

రావికమతం, న్యూస్‌టుడే: సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్‌ను ఆదేశించడంతో కల్యాణపులోవ జలాశయ గర్భంలోని ఆక్రమణలపై యంత్రాంగంలో కదలిక వచ్చింది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పొక్లెన్‌లతో తొలగించే చర్యలు చేపట్టారు. కల్యాణపులోవ రిజర్వాయర్ ద్వారా సుమారు 5వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. జలాశయ గర్భం 200 ఎకరాల వరకు ఉండగా.. అందులో కొంత జిరాయితీ భూమి ఉందంటూ చీమలపాడుకు చెందిన ఓ మహిళ సహకారంతో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇటీవల జలాశయ గర్భాన్ని ఆక్రమించేందుకు పాల్పడ్డాడు. సుమారు 50 ఎకరాల వరకు మట్టితో పూడ్చేసి సాగు భూమిగా మార్చేశాడు. ఈ విషయం సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లినా పట్టించుకోలేదు. దాంతో ఆక్రమణదారుడు ఎగువ పరీవాహక ప్రాంతం నుంచి రిజర్వాయర్‌కు నీరు చేరవేసే కొండ గెడ్డలు, వాగుల దారులను, పూర్వం నుంచి ఉండే గోర్జను మట్టితో పూడ్చి వేశాడు. వీటన్నింటి ఫలితంగా జలాశయంలోకి నీరు రాని పరిస్థితి నెలకొంది. దాంతో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు డ్రోన్ ద్వారా ఇక్కడి ఆక్రమణలను చిత్రీకరించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె అధికారులతో త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ కూడా సరైన రీతిలో స్పందించకపోవడంతో ఇటీవల కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి దృష్టికి జనసేన నేత రాజు ఈ విషయం తీసుకెళ్లారు. సీఎం వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆ మేరకు శుక్ర, శనివారాల్లో మండల రెవెన్యూ, జల వనరులశాఖ అధికారులు జలాశయ పరిసరాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మూడు సర్వే సంఖ్యల్లో రిజర్వాయర్‌కు సంబంధించిన గోర్జను మట్టితో కప్పేసినట్లు గుర్తించి జేసీబీతో కొంత మేర తొలగించారు. మిగిలిన ఆక్రమణలను కూడా తొలగిస్తామని జల వనరుల శాఖ ఏఈ సూర్య తెలిపారు.

మట్టితో కప్పేసిన గోర్జను జేసీబీతో తొలగించారిలా..

యూజీసీ నెట్‌లో గిరిజన యువతి ప్రతిభ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విడుదల చేసిన 2026-యూజీసీ నెట్ ఫలితాల్లో ఏయూ తెలుగు విభాగం విద్యార్థిని, గిరిజన యువతి **సరోజిని** జేఆర్ఎఫ్ (జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్) సాధించడంతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత సాధించిందని తెలుగు విభాగాధిపతి ఆచార్య జెర్రా అప్పారావు తెలిపారు. జేఆర్ఎఫ్ సాధించడం ద్వారా ఉన్నత స్థాయి పరిశోధనకు ఆర్థిక సహకారం అందుతుందన్నారు. తద్వారా జాతీయస్థాయిలో పరిశోధకురాలిగా ఎదిగే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సరోజినికి పలువురు ఆచార్యులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

కేజీబీవీ మెరిట్ జాబితా విడుదల

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫైనల్ మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు సమగ్రశిక్షా అదనపు పథక సమన్వయకర్త కె.శ్రీరాములు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్జెక్టుల వారీగా అభ్యర్థుల మెరిట్ జాబితాను https:///sites.google.com/view/apcsakp వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు మార్కులను పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 31 సాయంత్రం 5గంటలలోపు జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో తెలియజేయాలన్నారు. వివరాలకు 9550784829 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

పట్టణ శివార్లలో భారీ జూదం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పురపాలకలోని బయ్యపురెడ్డిపాలెం-గొలుగొండ మండలం కశిమి సరిహద్దుల్లో ఓ భారీ జూదానికి పోలీసులు శనివారం అడ్డుకట్ట వేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ సిబ్బందితో వెళ్లి ఆకస్మికంగా జూదశిబిరంపై దాడి చేశారు. ఏకంగా 20 బైకులు, రూ.1,05,010 నగదుని స్వాధీనం చేసుకున్నారు. గేమింగ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలిపారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

గతంలో జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేసిన చొప్పా శ్రీనును సత్కరిస్తున్న మంత్రి మనోహర్

చొప్పా శ్రీనును సత్కరిస్తున్న మంత్రి మనోహర్

మునగపాక, న్యూస్‌టుడే: గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీచేసిన అభ్యర్థులందరూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. మునగపాక మండలం నాగవరానికి చెందిన జనసైనికుడు చొప్పా శ్రీను గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్యుతాపురం మండలం జెడ్పీటీసీగా జనసేన తరఫున పోటీ చేశారు. మంగళగిరిలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన్ను సత్కరించారు.

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 2న పవన్ కల్యాణ్ జన్మదినం నేపథ్యంలో ప్రతి గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజా సేవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాన్నారు. నియోజకవర్గంలో బైకు ర్యాలీ చేపట్టాలన్నారు. వీర మహిళలు, యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలన్నారు. సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయి స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డు వచ్చినట్లు హెచ్‌ఎం పి.విజయ తెలిపారు. జిల్లాలో ఐదో స్థానంలో నక్కపల్లి నిలిచిందన్నారు. ఈ అవార్డును డీఈఓ నాగేశ్వరరావు చేతుల మీదుగా అనకాపల్లిలో శనివారం స్వీకరించారు. కార్యక్రమంలో పీడీ నీరజ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ నాగేశ్వరరావు నుంచి అవార్డు తీసుకుంటున్న హెచ్‌ఎం విజయ తదితరులు

మొదటి గురువులు తల్లిదండ్రులే

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి తమ మొదటిగురువులు తల్లిదండ్రులేనని గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ అన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తల్లిదండ్రుల సమావేశం(పీటీఎం) జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడారు. పిల్లల ప్రవర్తన, నడవడికపై నిశిత పరిశీలన ఉండాలన్నారు. విద్యార్థులు దారితప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శ్రావణ మాసం.. పెళ్లిళ్లకు శ్రీకారం

★ అన్ని కులాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో అవివాహితులకు సువర్ణావకాశం

★ నేడు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. నగరంలోని అక్కయ్యపాలెం అబిద్‌నగర్ రత్నమాల రెసిడెన్సీలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(ఆదివారం, ఆగస్టు 30) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **91549 18858, 80086 33318** నంబర్లకు ఫోన్ చేయవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను ఇక్కడ తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. ★ ఈ శ్రావణంలో ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకొనే ప్రతి ఒక్కరి ప్రొఫైల్‌ను ఒక నెల పాటు ఎక్కువ మంది చూసుకునే అవకాశం(ప్రొఫైల్ హైలైటర్) కల్పిస్తున్నాం. అంతేకాకుండా మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం(అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు)కూడా పొందవచ్చు.

PUBLIC NOTICE

నా క్లయింట్ శ్రీ కప్పిరి సోమేశ్వరరావు S/o కప్పిరి సోమలింగం, డోర్ నెం. 14-97/1, గుండాల వీధి, తుమ్మపాల గ్రామం, అనకాపల్లి మండలం & జిల్లా, వారి తరఫున ఈ పబ్లిక్ నోటీసు జారీ చేయబడుచున్నది.

రావికమతం మండలం, బాధనపాడు గ్రామంలో గల పాత సర్వే సం.40లో భాగం, కొత్త సర్వే సం.71/1లోని **Ac. 9.00 Cents** మెట్టు భూమి, క్రయదస్తావేజు Regd. Doc. No.101/2014 (చోడవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో), తేదీ. 09-01-2014 ప్రకారం నా క్లయింట్ కు సర్వహక్కులు మరియు స్వాధీన అనుభవములతో కలదు.

సదరు ఆస్తికి సంబంధించి **O.S. No. 102/2026** దావా 9వ అదనపు జిల్లా & సెషన్స్ కోర్టు, చోడవరం నందు పెండింగు లో ఉంది. ఈ దావాలో ఆస్తిపై హక్కు, స్వాధీనం మరియు ఇతర పరిహారాలను నా క్లయింట్ కోరుతున్నారు.

సదరు షెడ్యూల్ ఆస్తిని **M/s Sai Charan Promoters (Visakhapatnam),** దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ వేముల పరంధామనాయుడు మరియు బొల్లాప్రగడ శ్రీనివాస (గర్జకాం) మరియు గొర్ల విజయ్ కుమార్ (రావికమతం) సంబంధిత ఇతర వ్యక్తులు విక్రయించుటకు లేదా ఏ విధమైన బదలాయింపు చేయుటకు హక్కు లేదని నా క్లయింట్ తెలియజేయుచున్నారు. పై ఆస్తి కోర్టు వ్యాజ్యంలో ఉన్నందున, దానిపై ఏవైనా క్రయవిక్రయాలు లేదా ఇతర బదలాయింపులు చేసిన పక్షంలో, అవి **O.S. No.102/2026** దావా ఫలితానికి లోబడి ఉంటాయి మరియు నా క్లయింట్ హక్కులకు బంధించవు.

కావున, పై షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయుటకు, బదలాయింపు చేసుకొనుటకు లేదా ఇతర విధంగా లావాదేవీ చేయుటకు ముందు సంబంధిత వ్యక్తులు కోర్టు వ్యాజ్యం మరియు ఆస్తి హక్కులను పూర్తిగా పరిశీలించవలసిందిగా ప్రజలకు తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్తి: రావికమతం మండలం, బాధనపాడు గ్రామం, పాత సర్వే సం.40లో భాగం, కొత్త సర్వే సం.71/1, విస్తీర్ణం Ac.9.00 Cents. తూర్పు : ప్రభుత్వ బంజరు భూమి, దక్షిణం: దిద్దీ గ్రామ పొలిమేర, పడమర : బొల్లాప్రగడ వారి నుండి వెంకటేశ్వరరావు క్రయము పొందిన భూమి, ఉత్తరం : మేడివాడ నుండి కొట్నావిల్లి వెళ్లే రహదారి

A V.S. BHAVANI PRASAD(B.Sc.,B.L), ADVOCATE
D.No:1-2-5. Ramalayam Street, Gandhinagaram,
ANAKAPALLI-531 001.

కార్యవర్తనము మరియు వేలం ప్రకటన

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో ..
అమలు అర్జీ సంఖ్య 6/2015లో అసలు వ్యాజ్యము సంఖ్య 296/2011
మధ్య
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, గాజువాక బ్రాంచి ...తీర్మానము పొందినవారు
మరియు
1. భీమరశెట్టి ప్రేమ సత్య శ్రీనివాస్, 2. భీమరశెట్టి విశ్వేశ్వరరావు 3. భీమరశెట్టి బాల త్రిపుర సుందరి, 4. కొణతాల రామలింగస్వామి 5. దొడ్డి బాబా విశ్వనాధరావు, 6. అళ్ళ హరిహర గోవిందప్రసాద్ 7. అళ్ళ కళ్యాణ్, 8. కర్రి వెంకటరమణ బాబు ...తీర్పు ఋణగ్రస్తులు

ఈ దిగువ పట్టి దాఖలా స్థిరాస్థి శ్రీమతి భీమరశెట్టి బాల త్రిపుర సుందరి ద్వారా మొదటి తీర్పు ఋణగ్రస్తునకు దాఖలా పడినది. సదరు ఆస్తిని పైన ఉదహరించిన గౌరవనీయులైన న్యాయస్థానములో **తేది. 15-09-2026న** వేలం వేయుటకు న్యాయస్థానమువారు నిర్ణయించి ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున యావన్మందికీ పత్రికా ముఖంగా ఈ వేలం గురించి తెలియజేయడమైనది. కావున వలయువారు ఆస్తి వేలంలో పై తేదీన పాల్గొనగలరు. విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ తుమ్మపాల శి॥ కొత్తవూరు గ్రామం, శారదానగర్, 11వ వీధి తా॥ జ.పట్టా నెం. 160రు బ్లాక్ నెంబరు 2రు, సర్వేనెం. 626/2(B)రులో చేరినట్టిన్ని రస్తాకు తూ.దిశగాయున్న డోర్ నెం. 3-125రులో 122.66 చ॥గ॥లు చేరిన గ్రౌండ్ ఫ్లోరు, 1వ ఫ్లోరు, 2వ ఫ్లోరు కల్గిన ఆర్.సి.సి. బిల్డింగ్ నివేశం ఇంటికి హద్దులు: **తూర్పు:** అళ్ళ పద్మావతి గారి యింటిగోడ, **పడమర:** యీ ఆస్తికిన్ని కొణతాల వరహాలక్ష్మి గారి ఆస్తులున్ను రహదారి నిమిత్తం సదరు 'కొణతాల వరహాలక్ష్మిగారు విడిచిపెట్టిన అ4లు వెడల్పుగల రివాజు రస్తా, **ఉత్తరం:** గెడ్డ బంజరు, **దక్షిణం:** యు. ఆశీర్వాదం గారి ఖాళీస్థలం.
❖గౌరవనీయులైన న్యాయస్థానంలో వేలంపాట జరుగు 'సమయము ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 5.00 మధ్య.
❖పైన ఉదహరింపబడిన ఆస్తికి సంబంధించి తీర్మానము పొందిన వారి **అంచనా విలువ రూ. 20,00,000/-**
❖పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించి గౌరవ న్యాయస్థానమువారి **అమీను విలువ రూ 45,00,000/-**
❖పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించి తీర్పు ఋణగ్రస్తులు యొక్క **అంచనా విలువ పొందుపరచలేదు.**

వేలం తేది: 15-09-2026న
(న్యాయస్థానము వారి ఆదేశానుసారము)

<u>గమనిక:</u> పై వేలంను, శ్రీ కోర్టువారు 03-06-19 తేదీన జారీచేసిన EA 30/2018 EP 6/2015 ఆర్డరును అనుసరించి, Order ప్రకారం షెడ్యూల్ ఆస్తిపై ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, అనకాపల్లి బ్రాంచి వారికి గల మార్ట్‌గేజ్ బాకీకి లోబడి జరుపబడును.

B.V.R. JOGA RAO, ADVOCATE
D.No: 3-6-21, Narasingarao Peta, . Anakapalli -531001, Visakhapatnam Dist. (AP)
Cell: 9246627432, 9640783303, 8008248899

అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చేయండి

సమావేశంలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, సీపీ శంఖబ్రత బాగ్చీ, అధికారులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పెండింగులో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సీపీ శంఖబ్రత బాగ్చీతో కలిసి జిల్లా విజిలెన్స్ అండ్ సఫాయి కర్మచారుల మానిటరింగ్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విచారణ దశలో ఉన్న 106 కేసులు, పెండింగ్‌లో ఉన్న 689 కేసుల విషయంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 42 కేసులు నమోదవగా, 40 కేసులకు రూ.62.88 లక్షలు నష్ట పరిహారం అందజేశామని తెలిపారు. హెచ్‌పీసీఎల్ వంటి ప్రముఖ సంస్థల సహాయంతో సఫాయి కర్మచారుల కుటుంబాల్లో అర్హులైన యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సీపీ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీసీపీ మణికంఠ, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రామారావు, ఆర్డీఓ దిలీప్ చక్రవర్తి, డీఈఓ ప్రేమకుమార్, ఎస్ఈ శ్యామ్ బాబు, గ్రామ/వార్డు సచివాలయ అధికారిణి పూర్ణిమాదేవి, కమిటీ సభ్యులు డా. సుబ్బారాయుడు, రాంబాబు, రమణ, శ్రీనివాసరావు, సీహెచ్ రాంబాబు, ఆంజనేయ మాలతి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలి

రాంబిల్లి, న్యూస్‌టుడే: అచ్యుతాపురం నాన్‌సెజ్‌లో పేరక్ ప్లాస్ట్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి రూ.కోటి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.రాము డిమాండు చేశారు. ఆ పరిశ్రమలో ఒప్పంద కార్మికుడుగా పనిచేస్తున్న ఒడిశాకు చెందిన కుషాన్ మాజీ హి (32) మూడు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడ్డాడని స్థానిక ఎస్సై నాగేంద్ర చెప్పారు. కుషాన్ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని, మృతదేహం కేజీహెచ్ మార్చురిలో ఉంచారని ఆయన తెలిపారు. ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదాన్ని యాజమాన్యం గోప్యంగా ఉంచడంపై సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.రాము మండిపడ్డారు. యాజమాన్యం కార్మికుల ప్రాణాలకు భద్రత లేకుండా లాభాలే పరమావధిగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే యాజమాన్యంపై చర్యలు తీసుకొని కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండు చేశారు.

నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు: ఎమ్మెల్సీ ఆలపాటి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

గాజువాక, న్యూస్‌టుడే: ఉన్నత చదువులతోపాటు నైపుణ్య శిక్షణ అలవర్చుకుని యువత ఉపాధికి బాటలు వేసుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గాజువాక శ్రీనగర్‌లోని టీఎస్సార్, టీబీకే కళాశాల ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం మెగాజాబ్ మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలపాటి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించనున్నట్లు ప్రకటించిందని.. ఆ ప్రకారంగా అన్ని నియోజకవర్గాల్లో మెగా జాబ్‌మేళాలు నిర్వహిస్తోందని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ.. ఇటీవల 8 జాబ్‌మేళాలు నిర్వహించగా 1627మందికి ఉద్యోగాలు దక్కాయన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం యువతకు అన్ని అవకాశాలు సమృద్ధిగా కల్పిస్తోందన్నారు. జాబ్‌మేళాలో 74 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా.. 3వేల ఖాళీల భర్తీకి నియామక ప్రక్రియ చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

మెడ్‌కో డాక్టర్ శివరామకృష్ణకు చుక్కెదురు

విశాఖపట్నం: కింగ్ జార్జి ఆసుపత్రి(కేజీహెచ్)లో ఎన్టీఆర్ వైద్య సేవలను పర్యవేక్షించేందుకు ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి ఇటీవల నియమించిన మెడ్‌కో(మెడికల్ కోఆర్డినేటర్) డాక్టర్ శివరామకృష్ణకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు నుంచి చుక్కెదురైంది. ఆయనకు లాగిన్ ఇవ్వడానికి ట్రస్టు వైద్యాధికారులు అంగీకరించలేదు. ఇప్పటికే ఆయన పేరు విజయనగరంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో లాగిన్ కావడంతో కేజీహెచ్‌లో ఇచ్చేందుకు నిరాకరించారు. ఎక్కడో ఒకచోట మాత్రమే లాగిన్ అవడానికి అవకాశం ఉందని తెలిపారు.

4న సింహగిరిపై శ్రీకృష్ణ జయంతి

సింహాచలం, న్యూస్‌టుడే: వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జయంతిని వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఈవో జల్లేపల్లి వెంకటరావు తెలిపారు. ఉత్సవం నేపథ్యంలో ఆ రోజు రాత్రి 7గంటల తర్వాత భక్తులకు దర్శనాలు లభించవని తెలియజేశారు. రాత్రి ఆరాధన టికెట్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. 5వ తేదీన సాయంత్రం 4.30గంటల నుంచి సింహగిరిపై ఆలయ రాజగోపురం ఎదురుగా ఉట్ల సంబరం సంప్రదాయబద్ధంగా జరుగుతుందని వివరించారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ఎస్.రాయవరం: గుర్రాజుపేట కూడలి సమీపంలో అతివేగంతో వచ్చిన కారు సైకిల్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. నక్కపల్లి మండలం చినతీనార్లకు చెందిన పెంకె మన్నయ్య (65), గుడివాడలో భూమిని కౌలుకు సాగుచేస్తున్నారు. శనివారం రాత్రి పొలం నుంచి సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా రేవుపోలవరం నుంచి అతివేగంగా వచ్చిన కారు వెనుకనుంచి మన్నయ్య సైకిల్‌ను, మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మన్నయ్య తలకి గాయమై ఘటనా స్థలంలోనే మృతిచెందగా, ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. కారు నడిపిన వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

మాటల్లో పర్యాటకం.. అదంతా నాటకం

★ డొక్కు బస్సుల్లో వెళ్లేదెలా?
★ అధికారుల చర్యలతో ఆదాయానికి గండి
★ 'ప్రైవేట్ ట్రావెల్స్' వైపు చూస్తున్న పర్యాటకులు

ఈనాడు, విశాఖపట్నం: పర్యాటకం పేరెత్తిన వెంటనే గుర్తుకు వచ్చేది విశాఖపట్నం, పరిసర ప్రాంతాలే. అంతగా జనం మనసుల్లో నిలిచిపోయిన అద్భుతాలను అందరూ చూడాలని పర్యాటక రంగానికి ఊతం ఇచ్చే ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. ఈ క్రమంలో అసలు సంగతి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆయా ప్రాంతాలకు వెళ్లేలా నడపాల్సిన వాహనాలు చూస్తే... ఎవరూ పర్యాటక శాఖ కేంద్రం వైపే కన్నెత్తి చూడరు అనేలా ఉన్నాయి. డొక్కు బస్సులు.. అరిగిన టైర్లతో పర్యాటక శాఖ ప్యాకేజీలు నడుస్తున్నాయి. కనీసం ఏసీ సౌకర్యం కూడా లేదు. ఇదే సమయంలో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు చక్కటి ప్యాకేజీలతో తమ వైపు తిప్పుకుంటున్నారు. ఇలా అయితే పర్యాటక శాఖకు ఆదాయం ఎలా వస్తుంది? కావాలనే ఇలా చేస్తున్నారా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సీజన్ మొదలయ్యే నాటికి..

వివిధ ప్రాంతాల నుంచి విశాఖకు అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివస్తారు. నగర అందాలతో పాటు అరకు, అనంతగిరి, బొర్రా, లంబసింగి ప్రాంతాలను సందర్శిస్తారు. పశ్చిమబెంగాల్, తమిళనాడు, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ రాష్ట్రాల నుంచి సందర్శకులు వస్తుంటారు. వీరంతా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) నిర్వహించే ప్యాకేజీల్లో వెళ్లేందుకు ఆసక్తి చూపుతారు. దసరా నుంచి పర్యాటకుల తాకిడి మరింత పెరగనుంది. ఈ డిమాండును దృష్టిలో ఉంచుకొని కొత్త వాహనాలను సమకూర్చుకోవాల్సి ఉంది.

మూలకు చేరిన బస్సులు

ఆ వాహనాలతోనా: విశాఖ కేంద్రంగా ❶ బస్సులు, ఇన్నోవాలు గతంలో పది వరకు ఉంటే ఇప్పుడు అయిదే తిరుగుతున్నాయి. అవన్నీ పాతబడగా వాటితోనే అరకు ప్యాకేజీలు నడుపుతున్నారు. రెండు ఇన్నోవాలు తీసుకొని 15 ఏళ్లయింది. నాన్ ఏసీ 18 సీట్ల బస్సులు రెండు, 36 సీట్ల బస్సు ఒకటుంది. వీటిని 2013లో కొనుగోలు చేశారు.

❷ ★ ప్రతి వాహనం లక్ష కిలోమీటర్ల పైబడి తిరిగింది. అవే ఘాట్ రోడ్లలో ప్రయాణిస్తున్నాయి. కనీసం కొత్త మోడల్ కార్లయినా లేవు. రెండు 18 సీట్ల బస్సులు, ఒక 36 సీట్ల బస్సు మూలకు చేరాయి.

ప్యాకేజీలపై ప్రభావం..

★ ప్రస్తుతం నడుస్తున్నవి పర్యాటకుల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో ఒకసారి వచ్చిన వారు మళ్లీ ఆ ప్యాకేజీలు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. గతంలో విశాఖ-లంబసింగి-పాడేరు, విశాఖపట్నం హెరిటేజ్ టూర్, అరకు-లంబసింగి, అరకు- మాచ్‌ఖండ్, విశాఖ-అరసవల్లి శ్రీకూర్మం- శ్రీముఖలింగం, విశాఖ- సింహాచలం-అన్నవరం, విశాఖ-కోరంగి, విశాఖ- ద్రాక్షారామం, విశాఖ-పాపికొండలు ప్యాకేజీలు నిర్వహించేవారు. వాటికి అంతంత డిమాండు ఉండగా సరైన బస్సులు లేకపోవడంతో ఆపేశారు. ఆ తర్వాత ప్రైవేటు బస్సుల నిర్వాహకులతో కలిసి చేపట్టినా పెద్దగా విజయవంతం కాలేదు.

★ గతంలో విశాఖ నుంచి తిరుపతికి వారంలో రెండుసార్లు పర్యాటక బస్సులు నడిపేవారు. ఇందుకు రెండు వోల్వో బస్సులు తిరిగేవి. కొవిడ్ తర్వాత మళ్లీ నిర్వహించాల్సినప్పటికీ రోడ్డెక్కలేదు. ఆ తర్వాత ఆ రెండు బస్సులు విశాఖ నుంచి వెళ్లిపోయాయి.

వృద్ధురాలిపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

విజయనగరం, న్యూస్‌టుడే: నగరానికి చెందిన 82 ఏళ్ల వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. విజయనగరం మహిళా పోలీసుస్టేషన్ డీఎస్పీ పీవీవీ నర్సింహరావు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్షాటన చేసుకుంటున్న ఒక వృద్ధురాలిపై ఇటీవల విజయనగరంలోని గాజులరేగ రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని విశాఖపట్నంలోని గాజువాక ప్రాంతానికి చెందిన శీల ప్రసాదరెడ్డిగా గుర్తించారు. అరెస్టు చేసి, రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. నిందితుడు 15 ఏళ్ల క్రితమే వలస వచ్చి, ప్లాస్టిక్ సీసాలు సేకరించి, ఆ డబ్బులతో జీవిస్తున్నాడన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	114	105
లైవ్	141	125
డ్రెస్డ్	219	220
స్కిన్‌లెస్	247	230

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న నాగజగదీశ్వరరావు, కోట్ని బాలాజీ

సీఎంకు స్వాగతం

అరకులోయ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగదీశ్వరరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ తదితరులు ఘన స్వాగతం పలికారు. – న్యూస్‌టుడే, అరకులోయ

రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రక్తదానం మరొకరికి ప్రాణదానమని ములకలాపల్లి మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి పేర్కొన్నారు. కంపెనీ స్థాపించి 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం విశాఖపట్నం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కంపెనీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని వైద్యులు సత్యనారాయణ పేర్కొన్నారు. కంపెనీ ఉద్యోగులు, కార్మికులు, మహిళలు రక్తదానం చేశారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న కంపెనీ ఉద్యోగులు

భక్తిశ్రద్ధలతో ఆరాధన ఉత్సవాలు

పూల అలంకరణలో రాఘవేంద్రస్వామి

విశేష అలంకారంలో స్వామి నిజరూపం

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని వేల్పులవీధి రాఘవేంద్రస్వామి ఆలయంలో రాఘవేంద్రస్వామి మూలమృత్తిక బృందావన మందిరం ఆధ్వర్యంలో స్వామి 355వ ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోపూజ, లక్ష్మీపూజతో ప్రారంభించారు. శనివారం కనక మహాపూజ, అభిషేకాలు, అష్టోత్తర గోత్రనామపూజలు నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అలంకరించారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్నకు శనివారం విశేష పూజలు జరిగాయి. తెల్లవారుజామున కొండపై నిజరూపానికి అర్చకులు అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేపట్టారు. దిగువన ఆలయంలో ఉత్సవమూర్తులకు పుష్పాలంకారం చేసి హారతులిచ్చారు. బాలభోగ సమర్పించారు.

కశింకోట, న్యూస్‌టుడే: శ్రావణమాసం మూడవ శనివారం పురస్కరించుకొని కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యానమందిరంలో స్వామివారికి విశేష పూజలు చేశారు. అర్చకులు రేజేటి శ్రీరామ చరణాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అర్చన,అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, రాత్రికి ప్రత్యేక హారతి సమర్పించారు. భక్తులు లక్ష్మీ వల్లభ గోవింద అంటూ స్వామిని కీర్తించారు.

మునగపాక, న్యూస్‌టుడే: తిమ్మరాజుపేటలో మరిడిమాంబ అమ్మవారి అంబలం పూజ శనివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి మాల ధరించిన భక్తులు భక్తిగీతాలు ఆలపించారు. పంచామృతాలతో అమ్మవారి అభిషేకం చేశారు. సెప్టెంబరు మూడున అమ్మవారి పండగ జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

గంగ పుత్రుల భద్రత గాల్లోనే..!

- విశాఖలో గల్లంతు ఘటనతోనైనా మేల్కొంటారా?
- పంపిణీ కాని ట్రాన్స్‌పాండర్లు

అచ్యుతాపురం, పాయకరావుపేట, న్యూస్‌టుడే: రాకాసి అలలకు ఎదురొడ్డి వేటకు వెళ్లడం సాహసమే. ఆదాయం మాటెలా ఉన్నా ప్రాణాలు పణంగా పెట్టి కల్లోల కడలిలో దూసుకుపోవాలి. ఈ సందర్భంలో గంగపుత్రుల భద్రత ఎప్పుడూ ప్రశ్నార్థకమే. తుపాన్లు, పెనుగాలుల్లో చిక్కుకున్న వారి కష్టం వర్ణనాతీతమే. వీటికి సమాధానంగా తీసుకువచ్చిందే ట్రాన్స్‌పాండర్. సంద్రంలోని గంగపుత్రుల ఉనికిని క్షణాల్లో తెలుసుకోవడానికి ఇది వెన్నుదన్నుగా నిలుస్తుంది. అయితే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సాంకేతిక పరికరాలు అన్ని బోట్లకు చేరడంలేదు.

వేటకు వెళ్తున్న మత్స్యకారులు

ఉమ్మడి విశాఖ జిల్లాలో 120 కిలోమీటర్ల పొడవున తీరప్రాంతం విస్తరించి ఉంది. అనకాపల్లి జిల్లాల ఆరు మండలాల్లో 72 కి.మీ. పొడవున 28 గ్రామాల్లో 70 వేల మంది మత్స్యకారులు సముద్రాన్నే నమ్ముకుని జీవిస్తున్నారు. జిల్లాలో గత జనవరి నుంచి ఇప్పటివరకు వేటకు వెళ్లి 22 మంది మృతిచెందారు. పూడిమడక తీరంలో ఆరు నెలల వ్యవధిలో నలుగురు గల్లంతై మృతిచెందారు. జిల్లాలో 2643 బోట్లు ఉండగా కేవలం 25 శాతం బోట్లకు మాత్రమే ట్రాన్స్‌పాండర్లను అధికారులు ఏర్పాటుచేశారు. సాంకేతికత అభివృద్ధి చెందిన రోజుల్లోనూ సరైన రక్షణలేకుండా మత్స్యకారులు చేపలవేటకు వెళ్లి గల్లంతవుతున్నారు.


సెక్యూరిటీ గార్డ్స్ (Male) కావలెను. (పెదగంట్యాడ, గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ 9642333199.

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, గుర్రంపాలెంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గంటల డ్యూటీ, జీతం: 15,000/-, వివరాలకు.7288004466

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

1 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

చోడవరం పట్టణం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్‌హబ్ కేంద్రంలో వచ్చే నెల 1వ తేదీ నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు చోడవరం నియోజకవర్గ నైపుణ్యాభివృద్ధి సంస్థ సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగినవారు శిక్షణకు అర్హులన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ మూడు నెలలపాటు ఉంటుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెంకన్నకు ప్రత్యేక అలంకరణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వేంకటేశ్వరస్వామి శనివారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నీలకంఠ మాధవరావు అనే భక్తుడు పూలదండలు సమకూర్చారు. పలువురు భక్తులు ఏడువారాల పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొలిశెట్టి సూరిబాబు అనే భక్తుడు ప్రసాద వితరణ చేపట్టారు.

ఉపాధ్యాయులకు అవగాహన

రావికమతం, న్యూస్‌టుడే: దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు కోసం ప్రశస్త యాప్‌పై ఉపాధ్యాయులకు శనివారం మేడివాడ జడ్పీ హైస్కూల్లో అవగాహన కార్యక్రమం జరిగింది. సెప్టెంబరు ఒకటి నుంచి ప్రశస్త యాప్ ద్వారా దివ్యాంగ విద్యార్థులను గుర్తించాల్సి ఉందని ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడు చెప్పారు. ఈ మేరకు సంబంధిత యాప్‌ను అందరూ తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకుని ఈనెల 31వ తేదీలోగా రిజిస్టర్ కావాలని సూచించారు.

సెల్‌ఫోన్‌లో ప్రశస్త యాప్‌ను డౌన్లోడ్ చేసినట్లు చూపుతున్న ఉపాధ్యాయులు

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

అప్పలరాజుపురంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు బండారు, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చీడికాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలికవసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని, ఇందులో భాగంగా రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. చీడికాడ మండలం వరహాపురం నుంచి విజయరామరాజుపేట, కోనాం నుంచి బీఎన్ రోడ్డుకు రెండు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.5.85 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం వరహాపురం, అప్పలరాజుపురం గ్రామాల్లో శనివారం జరిగిన కార్యక్రమాల్లో ఈ రహదారుల అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాలను స్థానిక నాయకులతో కలిసి మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆవిష్కరించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యురాలు పోతల రమణమ్మ, కోనాం జలాశయం మాజీ ఛైర్మన్ గండి ముసలినాయుడు, మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, చీడికాడ పీఏసీఎస్ అధ్యక్షుడు గవిరెడ్డి జగన్నాథం, జైతవరం ఎంపీటీసీ సభ్యుడు పైలా ముత్యాలనాయుడు, డోకల అక్కునాయుడు, బండారు దేముడునాయుడు, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

కొండ శిఖర గ్రామాలకు రహదారి సౌకర్యం

రావికమతం, న్యూస్‌టుడే

ఇప్పటి వరకు కాలినడకన రాకపోకలు సాగించే కొండ శిఖర గిరిజన గ్రామాలకు చక్కటి తారు రోడ్డు సౌకర్యం లభించనుండడంతో ఇక డోలీ మోతల నుంచి విముక్తి లభిస్తుందని ఆయా ప్రాంతీయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

❖ చీమలపాడు పంచాయతీ చలిసింగం గ్రామం కొండల మధ్యలో ఉంది. ఇక్కడ 405 మంది జనాభా నివసిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు. గర్భిణులతో పాటు రోగులను డోలీ మోతలతో కొండ దిగువ సీకాయపాడు వరకు మోసుకొచ్చి అక్కడి నుంచి ఆటోల్లో ఆసుపత్రులకు తరలించాల్సిన పరిస్థితి. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అక్కడి జనం ఎన్నాళ్లగానో మొరపెట్టుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు కృషితో తారురోడ్డు నిర్మాణానికి నాబార్డు నుంచి రూ.2.65 కోట్లు మంజూరయ్యాయి. గతేడాది జనవరిలో పనులు మొదలైనా తర్వాత అటవీ అధికారుల అభ్యంతరంతో కొన్నాళ్ల పాటు నిలిచిపోయాయి. తర్వాత జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కృషితో అటవీ అనుమతులు లభించి రహదారి నిర్మాణానికి మార్గం సుగమం అయింది.

చలిసింగం గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు

❖ వి.మాడుగుల-రావికమతం మండలాల సరిహద్దులోని కొండ శిఖర జీలుగులోవలో పీవీటీజీ తెగకు చెందిన 13 కుటుంబాల వారు నివసిస్తున్నారు. వారికి డోలీ మోతలు తప్పడం లేదు. ఇక్కడ 15 మంది బడి పిల్లలు ఉన్నారు. స్థానికంగా పాఠశాల లేకపోవడంతో ఆరు కి.మీ. దూరంలోని జెడ్.జోగింపేట బడికి గుర్రాలపై కొండలు దాటుకొని వస్తుంటారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే రాజు చొరవతో ఉపాధి హామీ పథకం కింద తారు రోడ్డు నిర్మాణానికి రూ.2.07 కోట్లు మంజూరు చేయించారు.

❖ సీకాయపాడు నుంచి చలిసింగం వరకు కొండల మధ్యలో నుంచి 5 మీటర్ల వెడల్పుతో 2.07 కి.మీ. మేర రోడ్డు ఫార్మేషన్ చేపట్టి ఎర్త్‌వర్క్ పనులు పూర్తి చేశారు. 3.75 మీటర్ల వెడల్పుతో తారు (బి.టి) రోడ్డు వేయాల్సి ఉంది. ఆ పనులు కూడా సకాలంలో పూర్తి చేయిస్తామని పంచాయతీరాజ్ ప్రాజెక్టు ఇంజినీర్ శ్రీనివాసరావు తెలిపారు.

❖ ఆ నిధులతో జెడ్.జోగింపేట నుంచి నేరేడుబంద వరకు 2.07 కి.మీ. మేర తారు రోడ్డు నిర్మించాల్సి ఉంది. గతేడాది జనవరిలో పనులు ప్రారంభించి రోడ్డు ఫార్మేషన్ పూర్తి చేశారు. మార్గ మధ్యలో రెండు కల్వర్టులు నిర్మించారు. గుత్తేదారుడికి రూ.98 లక్షల వరకు బిల్లులు చెల్లించారు. తర్వాత వేర్వేరు కారణాలతో పనులు నిలిచిపోయాయి. ఈ రోడ్డుకు కూడా అటవీశాఖ అభ్యంతరాలున్నప్పటికీ తర్వాత అనుమతులు తీసుకొచ్చి రోడ్డు నిర్మాణానికి అధికారులు మార్గం సుగమం చేశారు. త్వరితగతిన ఈ రోడ్డు పని పూర్తి చేయించాలని నేరేడుబంద ఆదివాసీలు కోరుతున్నారు.

జెడ్.జోగింపేట -నేరేడు బంద మధ్య చదును చేశారిలా..

నేడు సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడి పర్యటన

దేవరాపల్లి, న్యూస్‌టుడే: సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుని లక్ష్మణరావు ఆదివారం అనకాపల్లి జిల్లాలో పర్యటిస్తారని ఆ సంస్థల జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఉదయం 10 గంటలకు దేవరాపల్లి మండలం వేచలంలో జరిగే ప్రేమ తరు కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం చోడవరం చేరుకుని, ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. తర్వాత అనకాపల్లి, తాళ్లపాలెంలలో జరిగే సత్యసాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.

బస్‌షెల్టర్ల ఏర్పాటుకు వినతి

నాతవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రం నాతవరం పోలీస్ స్టేషన్, తాండవ కూడలిలో బస్‌షెల్టర్ల నిర్మాణాలకు నేతలు చొరవ చూపాలని మండల వాసులు కోరుతున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న తాండవ ప్రధాన కూడలి వద్ద గతంలో ఉన్న షెల్టర్‌ను తొలగించారు. దీంతో ప్రయాణికులు నడిరోడ్డుపై ఎండైనా వానైనా నిలబడాల్సి వస్తుంది. మండల కేంద్రానికి వచ్చే వైపున ఇదే పరిస్థితి ఉంది. స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రభుత్వ కార్యాలయాల సముదాయానికి వచ్చేవారికోసం ఇక్కడ కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

నాతవరం, న్యూస్‌టుడే: మల్లుభూపాలపట్నం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 11 గంటల నుంచి విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ చంద్రమౌళి తెలిపారు. ఈ మేరకు మల్లుభూపాలపట్నం, గన్నవరం, శృంగవరం, గాంధీనగరం, మెట్ట, వీరభూపతి, యరక భూపతి అగ్రహారం, కె.ఆర్.సి.పురం, మాసయ్యపేట గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అ వీ ఇ వీ

రక్తదానానికి ముందుకు రావాలి : రాజేష్

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు జన్మదినం సందర్భంగా సెప్టెంబరు 4న మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు చింతకాయల రాజేష్ వెల్లడించారు. శనివారం నిర్వహించిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ గతేడాది 1000 మందికి పైగా రక్తదానం చేశారన్నారు. ఈ ఏడాది అంతకు రెట్టింపు రక్తదానాలు జరిగేలా నాయకులంతా కృషి చేయాలని కోరారు. సెప్టెంబరు రెండున పాయకరావుపేటలో పోలవరం ఎడమ కాలువ వద్ద జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేస్తున్నందున రైతులు, పార్టీ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనేలా చూడాలని కోరారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రేమసమాజంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పవన్‌కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని టీమ్ జేఎస్పీ ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్ రాజు, నియోజకవర్గ వీర మహిళా అధ్యక్షురాలు నందవరపు రమాదేవి ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు. యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని కోరారు.

పొగ సమస్య పరిష్కారానికి చర్యలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సాగరం పంచాయతీ వాడపాడు సమీపంలో శారదా నది వంతెన పక్కన వ్యర్థాలు వేసి నిప్పు పెట్టడం వల్ల ప్రయాణికులు పొగతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య పునరావృతం కాకుండా ఎంపీడీవో కొంకి అప్పారావు పరిష్కార చర్యలు చేపట్టారు. చెత్తకు నిప్పు పెట్టే ప్రదేశంలో మట్టి వేయించి మొక్కలు నాటేందుకు అవసరమైన పనులు చేపట్టారు. ఇకపై అక్కడ ఎవరూ చెత్త వేసి నిప్పు పెట్టే అవకాశం లేకుండా చేయడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

'ఫ్లోరైడ్' సమస్యకు నిధుల మంజూరు

రోలుగుంట, న్యూస్‌టుడే: 'ఫ్లోరైడ్' కారణంగా రోలుగుంటలోని ప్రజలు తాగునీటికి పడుతున్న ఇబ్బందులపై ఉన్నతాధికారులు స్పందించారు. స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలకు చెందిన మహిళలు ఇటీవల ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయం పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో రావడంతో ఆర్.డబ్ల్యు.ఎస్. జిల్లా అధికారులు ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సమస్య పరిష్కారానికి రూ.5లక్షలు కేటాయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి

చీడికాడ, న్యూస్‌టుడే: బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం చీడికాడ మండలం అప్పలరాజుపురంలో నిర్వహించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులతో బ్రహ్మకుమారీలు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అప్పలరాజుపురం హైస్కూల్‌లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు, ఎంఈఓ-1, 2 సుకుమార్, వెంకటరమణ, హెచ్‌ఎం సతీశ్ తదితరులకు రాఖీలు కట్టారు. వృద్ధాశ్రమంలో మిఠాయిలు పంచిపెట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చోడవరం-లక్ష్మీపురం దారిలోని జర్నలిస్టుకాలనీ సమీపంలో వీధి దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయి.

–అప్పారావు, వాహన చోదకులు ✓: వెంటనే పరిశీలించి విద్యుత్తు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. –శ్రీనురాజు, ఏఈ, విద్యుత్తుశాఖ

తెలుగును వెలిగించిన గిడుగు

నాతవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో..

నాతవరం, న్యూస్‌టుడే: తెలుగు భాషను ప్రజలకు చేరువ చేసిన గిడుగు ఆదర్శాన్ని ఉపాధ్యాయులు చాటి చెప్పారు. శనివారం తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక జడ్పీ పాఠశాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వచన భాగాలతో కూడిన సందర్భాలను విద్యార్థులతో మాట్లాడించారు. అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు అనూరాధ విద్యార్థులకు హాకీ ప్రాధాన్యాన్ని వివరించారు. హెచ్.ఎం సత్యనారాయణ, గోపాలకృష్ణ, ఆర్.దేవుళ్లు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు.

మాకవరపాలెం, న్యూస్‌టుడే : తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. అమ్మభాష తెలుగును నిర్లక్ష్యం చేయకూడదని ఇంటి దగ్గర తల్లిదండ్రులు, బంధువులు, ఇరుగుపొరుగు వారితో తెలుగు మాట్లాడాలని తెలిపారు.

నర్సీపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో..

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలంలోని పలు పాఠశాలల్లో ఈ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కొత్తయల్లవరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఏఎల్‌పురం, కొత్తమల్లంపేట, చోద్యం, జోగుంపేట తదితర పాఠశాల్లో ఈ వేడుకలు జరిగాయి.

పెదబొడ్డేపల్లి (నర్సీపట్నం), న్యూస్‌టుడే: మండలంలోని చెట్టుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోనూ ఈ వేడుకలు జరిగాయి. విద్యాకమిటీ ఛైర్మన్ పి.ఈశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ ధ్యాన్‌చంద్, గిడుగు రామమూర్తి పంతులు కృషిని వివరించారు. అనంతరం తెలుగులో ప్రతిభ చాటిన డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: విజయరామరాజుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఉదయ్‌భాస్కర్, ఆరిపాక కామేశ్వరరావు, పార్వతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

విజయరామరాజుపేట జడ్పీ పాఠశాలలో

అప్పలరాజుపురం హైస్కూల్‌లో క్రీడా పోటీలో పతకాలు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, తదితరులు

చీడికాడ, న్యూస్‌టుడే: అప్పలరాజుపురం హైస్కూల్‌లో 'మేరా యువ భారత్' ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి, పతకాలు అందజేశారు. గిడుగు వెంకట రామమూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూర్వ వీసీ ముర్రు ముత్యాలనాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: అయ్యన్న విద్యా సంస్థల్లోనూ ఈ వేడుకలు జరిగాయి. ఖాసిం, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు పద్యాలు ఆలపించారు.

ఆధునిక కాలానికి అనుగుణంగా వినూత్న బోధన

మాట్లాడుతున్న ఎంఈఓలు నీలకంఠం, సింహాచలం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆధునిక కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వినూత్న బోధన అందించాలని ఎంఈఓలు నీలకంఠం, సింహాచలం పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సముదాయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. మారిన పాఠ్య పుస్తకాలపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. బోధన మెరుగుపర్చుకోవడానికి ఈ సమావేశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థుల హాజరు, నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మండల పరిశీలకులు రాధాకృష్ణ, స్టేట్ రిసోర్స్‌పర్సన్ రాజ్‌కిరణ్, రాంబాబు, లక్ష్మి, నాగరాజు, చిరంజీవి, ప్రశాంత్, సీఆర్ఎంటీలు నాయుడు, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పోటీ పరీక్షల పుస్తకాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం రూ.6 లక్షల ఖర్చుతో పుస్తకాలు కొనుగోలు చేశామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజా తెలిపారు. శనివారం నర్సీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ త్వరలోనే జిల్లా అంతటికీ వీటిని సరఫరా చేస్తామని తెలిపారు. గ్రంథాలయాల్లో లభ్యమయ్యే వివరాలతో కూడిన యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. నచ్చిన పుస్తకాన్ని ఎంపిక చేసుకునేందుకు ఈ యాప్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడేవాటితో పాటు వివిధ పుస్తకాలను ప్రైవేట్‌బుక్ ట్రస్టు యాజమాన్యం విరాళంగా పంపిందని తెలిపారు. నర్సీపట్నం గ్రంథాలయానికి దాతలు విరాళంగా అందజేసిన తాళపత్ర గ్రంథాలను ఆయన ఆవిష్కరించారు. ఇటీవల జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న నేపథ్యంలో డివిజన్‌లోని పలువురు గ్రంథాలయ అధికారులు ఆయన్ని సత్కరించారు. నర్సీపట్నం లైబ్రేరియన్ దమయంతి, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆనంద్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజాని సత్కరిస్తున్న లైబ్రేరియన్లు

బాక్సర్లకు అయ్యన్న అభినందన

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలో శనివారం నిర్వహించిన అమరావతి ఛాంపియన్ షిప్ అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు రాష్ట్రస్థాయిలో స్వర్ణ, రజత పతకాలు సాధించిన నర్సీపట్నానికి చెందిన రోహిణి, హరిణి, మౌనిక, సమంత, తేజశ్విని, కుసుమలను అభినందించారు. వీరంతా అయ్యన్నను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. శాప్‌కోచ్ అబ్బు పాల్గొన్నారు.

తిరుపతిలో అయ్యన్నను కలిసిన నర్సీపట్నం బాక్సర్లు

ఎన్నికలకు సిద్ధం కండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులన్నీ పక్కాగా సన్నద్ధం కావాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజాన సూర్యచంద్ర కోరారు. ఇక్కడి రామారావుపేటలో శనివారం ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి పంచాయతీలోనూ అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. జనసైనికులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు వూడి చక్రవర్తి, అల్లాడ సురేష్, ప్రసాద్‌బాబు, శివ, రమణ, అలివేణిమంగ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నేత సూర్యచంద్ర

ఉపాధ్యాయులకు ఫిన్లాండ్‌లో ప్రశంస

రోలుగుంట, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఫిన్లాండ్ పర్యటనకు వెళ్లిన ఉపాధ్యాయులు ప్రశంసలు అందుకున్నారు. ఈనెల 16 నుంచి 27వ తేదీ వరకు ఫిన్లాండ్‌లో జరిగిన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నుంచి పి.వి.ఎం.నాగజ్యోతి, డీహెచ్ నాథ్, ఎల్.వి.ఎన్.రావు, విశాఖ నుంచి కుమారస్వామి, ఏఎస్ఆర్ జిల్లా నుంచి ఎం.సత్యారావు, ఎం.రాంబాబు పాల్గొన్నారు. 'జాయ్‌ఫుల్ లెర్నింగ్ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్' అనే అంశంపై వీరు పొందుపర్చిన ప్రాజెక్టుకు నిర్వాహకుల నుంచి ప్రశంసలు పొందారు. ఫిన్లాండ్ యూనివర్సిటీ ప్రతినిధుల నుంచి అంతర్జాతీయ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈమేరకు సంబంధిత ఉపాధ్యాయులకు ఆయా పాఠశాలల బోధన సిబ్బంది అభినందనలు తెలిపారు. ఫిన్లాండ్‌లో ప్రధానంగా విద్యార్థి కేంద్రిత అభ్యసనం, స్వతంత్ర ఆలోచన, ఉపాధ్యాయుల పాత్ర తదితర అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసినట్లు రోలుగుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని పి.వి.ఎం.నాగజ్యోతి పేర్కొన్నారు.

నాగజ్యోతిని అభినందిస్తున్న నిర్వాహకులు

అంగన్‌వాడీ కార్యకర్తలకు చీరల పంపిణీ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఐసీడీఎస్ పరిధిలోని మాడుగుల, చీడికాడ మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు, సిబ్బందికి పంచాయతీరాజ్ శాఖ అతిథి భవనంలో ఎమ్మెల్యే చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 158 మంది కార్యకర్తలు, 148 మంది ఆయాలకు చీరలు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, తెదేపా మండల అధ్యక్షుడు కార్యదర్శులు, నందారపు సన్యాసిరావు, పుప్పాల రమేష్, ఐసీడీఎస్ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్రామాలకు ఆర్వో ప్లాంట్‌ల మంజూరు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాడుగుల, కేజేపురం, కింతలి, కొండయ్యపాలెం, వమ్మలి, ఎం.కోడూరు గ్రామాల ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు ఎంపీ నిధులు మంజూరైనట్లు మండల భాజపా అధ్యక్షుడు మెలిపాక స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న మంచినీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేశారని, త్వరలో ఆయా గ్రామాల్లో ప్లాంట్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్లు మంజూరు చేశారన్నారు.

విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ముత్యాలనాయుడు

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. పైడిమర్రి వెంకటసుబ్బారావు రాసిన భారతదేశం నా మాతృభూమి.. భారతీయులందరూ నా సహోదరులు ప్రతిజ్ఞను అందులోని పరమార్థాన్ని అర్థం చేసుకున్నప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతామని అన్నారు. ఈ నేపథ్యంలో 'ఆసేతు హిమాచలం.. ఒకే కుటుంబం' పేరుతో 'ఈనాడు'లో ముత్యాలనాయుడు రాసిన ప్రత్యేక వ్యాసం ప్రచురితమైంది. సంబంధిత వ్యాసాన్ని చిత్రపటాలుగా తయారు చేయించి అప్పలరాజుపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి విశాఖ జిల్లాలోని 500 పాఠశాలలకు ఈ చిత్రపటాలను అందజేయనున్నట్లు చెప్పారు. ఎంఈఓలు సుకుమార్, వెంకటరమణ, హెచ్‌ఎంలు సతీశ్, వరాహమూర్తి, ఫణికుమార్, తెలుగు ఉపాధ్యాయుడు సతీశ్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల విద్యాభివృద్ధికి తోడ్పాటు

దేవరాపల్లి: గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ చింతల సహకారంతో తోడ్పాటు అందిస్తున్నట్లు ఫౌండేషన్ ట్రస్టీలు లెక్కల నారాయణరావు, బాబూరావు స్పష్టం చేశారు. ఈ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని తామరబ్బ ప్రాథమికోన్నత పాఠశాలకు ఇతర గ్రామాల నుంచి నడిచి వస్తున్న ఆరుగురు విద్యార్థులకు రూ.40 వేల వ్యయంతో కొనుగోలు చేసిన సైకిళ్లను శనివారం అందజేశారు. ఎంఈవో ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిర్వహణకు కావాలి 'కసరత్తు'

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పార్కుల్లో వ్యాయామ, ఆట పరికరాలన్నింటికీ మరమ్మతులు చేయించి పౌరులకు అందుబాటులో ఉంచాల్సిన మున్సిపల్ అధికారులు అలసత్వం చూపుతున్నారు. పట్టణంలోని ప్రజలు ఆరోగ్యం, ఆనందం కోసం పార్కులను ఆశ్రయిస్తుంటారు. నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రి ఎదురుగా పాతికేళ్ల క్రితం నందనవనం పార్కు నిర్మించారు. దశలవారీగా దీన్ని అభివృద్ధి చేశారు. ఇటీవలే రూ.40 లక్షలు కేటాయించడంతో ప్రహరీ ఎత్తు చేయడం, స్కేటింగ్ రింక్ రెయిలింగ్ పునరుద్ధరించడం తదితర పనులు చేపట్టారు. పౌరులకు అవసరమైన వ్యాయామ, ఆట పరికరాలను మాత్రం బాగు చేయించలేదు. కసరత్తు చేసే పరికరాల వద్ద తుప్పలు, గడ్డి పెరిగిపోయాయి. రూ.60లక్షల అంచనాలతో తలపెట్టిన బాక్సింగ్ రింక్ నిర్మాణం కోసం గతంలో కొన్ని వ్యాయామ పరికరాలను తొలగించారు. అవిప్పుడు ఎక్కడున్నాయో తెలియడం లేదు. ఈ నందనవనానికి అనేకమంది ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకోసం వస్తుంటారు. వీరికి అవసరమైన బెంచీలు, చప్టాలు లేవు. స్కేటింగ్ రింక్‌లో తర్ఫీదుకు తల్లిదండ్రులు సహా పిల్లలు రోజూ వస్తుంటారు. ఆట పరికరాలన్నీ వినియోగంలోకి తీసుకువస్తే పిల్లలకు మరింత ఉపయుక్తంగా ఉంటుంది. పిల్లలు ఆడుకునే జారుడు బల్లకు రంధ్రాలు పడ్డాయి.. తూగుటుయ్యాల సీట్లు కొన్ని ఊడిపోయాయి. వేల రూపాయల ఖర్చుతోనే వీటిని పునరుద్ధరించే అవకాశం ఉన్నా ఏళ్ల తరబడి అధికారులు వీటిని బాగు చేయించడం లేదు. సమస్యని మున్సిపల్ డీఈఈ కామేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే వీటిని బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మరమ్మతుకు గురైన ఆట పరికరాలు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
ఇరుముడి
స్క్రీన్-2:
విశ్వనాథ్ అండ్ సన్స్

ఇన్ సర్వీస్ టెట్‌పై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: తమిళనాడు ప్రభుత్వం తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇన్ సర్వీస్ టెట్ విషయంలో మినహాయింపు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని గిరి జాగృతి అసోసియేషన్ అధ్యక్షుడు మోరి సింహాచలం, హిందీ మంచ్ రాష్ట్ర అధ్యక్షుడు కోనె శ్రీధర్ ఒక ప్రకటనలో కోరారు. విద్యాహక్కు చట్టంలో సవరణలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చించాలని పేర్కొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామికి పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి అభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

90598 98721 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం గోపాల్ నగర్ బాలికల వసతి గృహం వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. - డి.విశ్వనాథం, సబ్బవరం. ✓: పరిశీలించి చెత్త తొలగించే ఏర్పాటు చేస్తాం. - పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి.

ట్రెంచ్‌లు కప్పేసి.. గ్రావెల్ తరలించేసి

సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు
చోద్యం చూస్తున్న అధికారులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం దేశపాత్రునిపాలెం రెవెన్యూలో గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. వాహనాలు వెళ్లకుండా అధికారులు తవ్వించిన ట్రెంచ్‌లను కప్పేసి మరీ గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. అక్రమార్కుల బరితెగింపునకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడిగినంత ఇస్తే అటువైపు చూడటం లేదంటున్నారు. దీంతో గ్రావెల్ దందా రెచ్చిపోతోంది. గనుల శాఖ నుంచి అనుమతులు లేకుండానే కొండలు, గెడ్డ వాగులను ఎక్కడికక్కడ ఎడాపెడా తవ్వేస్తూ మట్టి, గ్రావెల్ దోపిడీకి పాల్పడుతున్నారు.

దేశపాత్రునిపాలెంలో గ్రావెల్ తవ్విన ప్రాంతం

తూతూమంత్రంగా చర్యలు:

సులభంగా డబ్బు సంపాదనకు అలవాటు పడిన కొంతమంది అక్రమార్కులు తవ్వకాలతో భారీ మొత్తంలో ఆర్జిస్తున్నారు. అధికారులపై ఒత్తిడి రావడంతో కొండ ప్రాంతంలో లారీలు వెళ్లకుండా కొద్దిరోజుల క్రితం రహదారికి అడ్డంగా యంత్రాలతో తూతూమంత్రంగా ట్రెంచ్‌లు తవ్వించి చేతులు దులిపేసుకున్నారు. దీంతో అక్రమార్కులు ట్రెంచ్‌లను యథావిధిగా కప్పేసి.. దాని పక్క నుంచి మరొక మార్గం ఏర్పాటు చేసుకుని తవ్వకాలు చేస్తున్నారు. అక్రమ తవ్వకాలపై పోలీసులతో కలిసి నిఘా పెడతామని గనులు, రెవెన్యూ అధికారులు చెబుతున్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయల్లా సాగిపోతోందని స్థానికులు చెబుతున్నారు. పరవాడ పారిశ్రామిక ప్రాంతంలోని పునాదులు, లోతట్టు ప్రాంతాల ఫిల్లింగ్ పనుల కోసం గ్రావెల్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. డంప్ గ్రావెల్ లారీ ధర రూ.6 వేలు వరకు పలుకుపోతోంది.

ట్రెంచ్‌ను కప్పేసి మార్గం చేసుకున్నారిలా..

> రాత్రి 10 గంటల తర్వాత పొక్లెయిన్‌లు, లారీలతో కొండ ప్రాంతంలో వాలిపోయి ఉదయం వరకు తవ్వకాలు చేపట్టి గ్రావెల్ తరలించుకుపోతున్నారు. పెద్దపెద్ద గుంతలు పెట్టడంతో వర్షాలకు నీటితో నిండి పశువులు, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. పచ్చదనం, పర్యావరణం దెబ్బతింటోంది. ఇప్పటికైనా గనులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

'ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం'

పెందుర్తి, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పష్టం చేశారు. జీవీఎంసీ 98వ వార్డు పెందుర్తి నియోజకవర్గ పరిధి సింహపురి లేఅవుట్‌లో కోటి రూపాయలతో చేపట్టిన పంచతత్వ పార్కు ప్రారంభించి రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహపురి లేఅవుట్ నివాసితుల విన్నపం మేరకు త్వరలో శ్మశానవాటిక నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మధురవాడ జెడ్పీ అయ్యప్పనాయుడు, డీఈ మణికుమార్, కూటమి నాయకులు, కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సింహపురికాలనీలో అభివృద్ధి పనుల శిలాఫలకాల ఆవిష్కరణలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు, తదితరులు

స్పందనకు వందనం

ఎట్టకేలకు గెడ్డలో పరిశుభ్రత

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సీ-1 జోన్ పార్కు సమీప గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయాయని శనివారం 'ఈనాడు'లో 'గెడ్డలో వ్యర్థాలు.. దుర్వాసనతో ఇబ్బందులు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేశ్ స్పందించి తక్షణమే పొక్లెయిన్ సహాయంతో గెడ్డలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో నైపుణ్యాలు పెంచుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని పరవాడ తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గొర్లెవానిపాలెం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మండలస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను శనివారం సాయంత్రం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం కాసేపు షటిల్ ఆడి యువతను ఉత్సాహపరిచారు. పోటీల్లో మొత్తం 25 జట్లు పాల్గొన్నాయి. పోటీలు ముగిశాక విజేతలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, గొర్లె కనకారావు, పైలా బుజ్జి, పైలా కృష్ణ, గండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభిస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు అవసరం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను అభివృద్ధి చేయాలని ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఐవోటీ, కృత్రిమ మేధ హార్డ్‌వేర్ ఎక్స్‌పోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత ఆలోచనలను ప్రోత్సహించాలన్నారు. వారు రూపొందించే ప్రాజెక్టులు కేవలం ప్రదర్శనలకు పరిమితం కాకుండా వాస్తవ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. వేసవిలో సూర్యోదయమైనా కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఎక్కువ సమయం వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతోందన్నారు. సూర్యోదయం, సూర్యాస్తమయ సమయాలను గుర్తించి వీధి దీపాలను ఆటోమేటిక్‌గా ఆన్,ఆఫ్ చేసే ఐఓటీ వ్యవస్థను విద్యార్థులు రూపొందించి అమలు చేయాలని కోరారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్‌లో ఇంజినీరింగ్ విద్యార్థులకు కోడింగ్ నైపుణ్యం ఎంతో అవసరమన్నారు. ఆసక్తిగల విద్యార్థులకు సాయంత్రం వేళల్లో కోడింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. ఏయూ ఇన్నోవేషన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆచార్య జి.ఎం.జె.రాజు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఆచార్య టి.ఆర్.జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

నమూనాలను తిలకిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

రక్తదాన శిబిరానికి స్పందన

సబ్బవరం, న్యూస్‌టుడే: మొగలిపురంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నుంచి వచ్చిన వైద్యులు యువకుల నుంచి 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం 30 మంది పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల కిట్లను అందించారు. గండి రవికుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సామగ్రి అందజేత

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ పెందుర్తి జోన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు అవసరమైన సామగ్రి పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక రత్నగిరినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పారిశుద్ధ్య సిబ్బందికి కొబ్బరినూనె, సబ్బులు అందజేశారు. వారి సేవలను కొనియాడారు. పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమానికి కూటమి సర్కారు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ హనుమంతు శంకర్రావు, ఏఎంహెచ్‌వో బండారు అప్పలనాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో కష్టాలు ఎదుర్కోవాలి

పెందుర్తి మండలం చింతలగ్రహారం కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ఎమ్మెల్యే పంచకర్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కష్టాలు రావడం సహజమని, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని పేర్కొన్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని గుర్తించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకూడదని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

కేస్‌షీటు పరిశీలిస్తున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ నరేంద్రసింగ్

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్ వైద్యులకు సూచించారు. శనివారం ఆయన పెందుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఓపీ, ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించారు. కేస్‌షీట్‌లను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. ల్యాబ్‌లో అందుతున్న సేవలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ హెచ్‌ఆర్‌కే దొరను ఆదేశించారు.

రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

పెందుర్తి, న్యూస్‌టుడే: వేపగుంట - జుత్తాడ రహదారి నిర్మాణ పనులకు ఆటంకాలు తప్పడం లేదు. శనివారం వేపగుంట సమీపంలో పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోగా బాధిత రైతులు అడ్డుకున్నారు. తమకు పరిహారం, టీడీఆర్‌లు జారీ చేయకుండా పనులు చేయడానికి సహకరించబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో జీవీఎంసీ ప్రణాళిక విభాగం అధికారులు, రైతులకు మధ్య వాగ్వాదం జరిగింది. పనులు అడ్డుకుంటే పోలీసు బందోబస్తు నడుమ కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు రైతులు నిరసన వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో టెంటు వేసి బైఠాయించారు. దీంతో అధికారులు అక్కడి నుంచి నిష్క్రమించారు.

పొక్లెయిన్‌కు అడ్డంగా కూర్చున్న బాధితులు

బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండు

పరవాడ, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 3న అనకాపల్లి నాలుగురోడ్ల కూడలిలో చేపట్టనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఆయన ఆవిష్కరించారు.

మాజీ మంత్రి హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత నందమూరి హరికృష్ణ పార్టీ కోసం అందించిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. తెదేపా విశాఖ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చోడె వెంకట పట్టాభిరామ్, లొడగల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై శనివారం సాయంత్రం జరిగిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన భక్త ప్రహ్లాద కూచిపూడి కళా బృందం కళాకారులు ప్రదర్శించిన నృసింహావతార ఘట్టం నృత్య రూపకం అలరించింది.

అక్రమంగా చెట్ల నరికివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలోని సోమునాయుడు గెడ్డకట్టు చెరువులో సుమారు 25 ఎకరాల్లో వేసిన సుమారు 40 ఏళ్ల వయసు గల ఏగిస, నేరేడు చెట్లను మూడు దఫాలుగా అమ్మేశారని, వాటిని ఇద్దరు వ్యక్తులు నరికి దౌర్జన్యంగా తరలించుకుపోతున్నారని గ్రామానికి చెందిన పలువురు ఆయకట్టు రైతులు శుక్రవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈనెల 25 నుంచి రాత్రివేళ నరికిన చెట్లను ట్రాక్టర్లపై తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోలేదన్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సెప్టెంబరు 21 నుంచి ఏయూలో సదస్సు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ స్టడీస్ ఆఫ్ సోషల్ ఇన్‌క్లూజన్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 21 నుంచి 25 వరకు సామాజిక సమ్మిళితం అంశంపై సదస్సు నిర్వహించనున్నారు. సదస్సుకు సంబంధించిన గోడపత్రికలను ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ శనివారం సెనేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సామాజిక సమ్మిళితం, సమగ్ర అభివృద్ధిపై అధ్యాపకులు, పరిశోధకుల సామర్థ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సీఎస్ఎస్ఐ డైరెక్టర్ పి.సుబ్బారావు, డీన్ అవుట్ రీచ్ ఆచార్య కె.రమాసుధ తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా గవర్నర్ హరిబాబుకు సత్కారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగర పర్యటనకు వచ్చిన ఒడిశా గవర్నర్ కంభపాటి హరిబాబును విశాఖ దక్షిణ నియోజకవర్గ భాజపా నాయకులు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. పార్టీ నాయకులు ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి, ఎన్.విజయానంద, ఆర్.రవికుమార్, ఎం.సత్యం, వెంకటేశ్వరరావు, ప్రసాద్‌రాజు, సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఆలయ ఈఓ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: బురుజుపేటలో కొలువైన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఈఓ శోభారాణి శనివారం విధుల్లో చేరారు. గత రెండు నెలల నుంచి ఆమె సెలవులో ఉన్నారు. ఇప్పటివరకు దేవాదాయశాఖ విశాఖ ప్రాంత డిప్యూటీ కమిషనర్(డీసీ) సుజాత ఇన్‌ఛార్జిగా సేవలందించారు.

అన్నప్రసాద పథకానికి విరాళాలు

సింహాచలం, న్యూస్‌టుడే: వరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు సమర్పించారు. పెదగంట్యాడ దరి సీకువానిపాలెం గ్రామానికి చెందిన అండిబోయిన అప్పారావు రూ.1,01,116 చెక్కు రూపంలో, శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన వంక భానుప్రకాశ్ రూ.1,00,116 నగదు రూపంలో, సుజాతనగర్ దరి రత్నగిరినగర్‌కు చెందిన మేడపాటి వెంకట వంశీవర్ధన్ రూ.1,11,200 నగదును దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకటరావు, అన్నప్రసాదం విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావు, ఆలయ పర్యవేక్షకుడు సూర్యనారాయణకు అందించారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలతో సత్కరించారు.

దాతలకు విరాళ ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకులు సూర్యనారాయణ

తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత

తెలుగు కవులు, సంప్రదాయ వస్త్రధారణలో సుజాతనగర్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు

చినముషిడివాడ ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో విద్యార్థుల నృత్యప్రదర్శన

ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: జనం మాటలు అక్షరాలుగా మారి అందరికీ చేరాలన్న సంకల్పంతో తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. శనివారం పలు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనం గురించి వక్తలు వివరించారు.
★ సుజాతనగర్ దరి ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని కవిత ఆధ్వర్యంలో.. చినముషిడివాడలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని చైతన్య ఆధ్వర్యంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. డీన్ రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు తెలుగు భాషపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పెందుర్తిలోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు అష్టదిగ్గజాల రూపకం ప్రదర్శించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు.
సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పాటలు, పద్యాలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు ఎంజే రవీంద్రబాబు తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి, గొప్పతనంపై వినిపించిన పద్యం ఆకర్షించింది. తెలుగుభాష ఔన్నత్యంపై తెలుగు ఉపాధ్యాయురాలు శారదాప్రసాద్ ప్రసంగించారు. పీడీ దొర క్రీడా దినోత్సవం గురించి వివరించారు.
లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ★ జీవీఎంసీ 77వ వార్డు పరిధి ఇస్లాంపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు హెచ్ఎం ప్రమీల తదితరులు నివాళులర్పించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ★ పరవాడ మండలం పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలుగు భాష గొప్పతనంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు ఆకట్టుకున్నాయి.

అష్టదిగ్గజాల వేషధారణలో పెందుర్తి శ్రీచైతన్య విద్యార్థులు

లంకెలపాలెం జడ్పీ హైస్కూల్‌లో గిడుగు రామ్మూర్తిపంతులు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పించిన హెచ్ఎం నాగేశ్వరరావు తదితరులు

పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో..

పెందుర్తి మండలం గ్రేటర్‌లో విలీనానికి ఏకగ్రీవ తీర్మానం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: గ్రేటర్ విశాఖలో పెందుర్తి మండలంలోని పదిహేను గ్రామ పంచాయతీలను విలీనం చేయడానికి అనుకూలంగా పెందుర్తి మండల పరిషత్ పాలకవర్గం శనివారం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఎంపీపీ గండ్రెడ్డి మాలతి నగేశ్ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ చివరి సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విలీనానికి తీర్మానం చేసిన పాలకవర్గాన్ని అభినందించారు. విలీన ప్రక్రియ పూర్తయ్యేసరికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పడుతుందని పేర్కొన్నారు. ఆ తర్వాతే ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఎన్నికలయ్యే వరకూ పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు ఆయా గ్రామాల్లో తగిన గౌరవం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. త్వరలో ప్రభుత్వం పెద్ద ఎత్తున పింఛన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో ఎంపీటీసీ సభ్యులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. తొలుత మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. చివరి సమావేశం కావడంతో పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే రమేశ్‌బాబును దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సమావేశంలో పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు, తహసీల్దార్ ఇంటి వెంకట అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు గొల్లవిల్లి వెంకటరమణ, చిరికి దేముడు, నందవరపు అప్పలరాజు, గండి హిమబిందు, సైపురాజు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, అధికారులు

నేడు వేంకటాద్రిపై చాతుర్మాస్య పూజల ముగింపు

వేంకటాద్రిపై శ్రీనివాసుడు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రి క్షేత్రంలో పదహారు రోజులుగా జరుగుతున్న చాతుర్మాస్య పూజలు ఆదివారం సంప్రదాయబద్ధంగా పరిసమాప్తమవుతాయని ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు తెలిపారు. ముగింపు సందర్భంగా ఉదయం విశేష హోమం, మహా పూర్ణాహుతి, 108 మంది దంపతులతో శ్రీనివాస కల్యాణం జరుగుతాయన్నారు. శనివారం శ్రీవారికి తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం, సహస్రనామార్చన, శ్రీనివాసుడి నిత్య కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాద్రినాథుడికి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువుదీరిన అప్పన్న స్వామికి శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ బేడామండపంలోని వేదికపై ఆసీనులను చేశారు. తులసీదళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ ఆర్ట్స్ కళాశాల పరిధిలోని వసతిగృహాలు, మెస్‌లను వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మెస్‌లకు వెళ్లి ఆహారం తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత, రుచిని పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

40వ వార్షికోత్సవం సందర్భముగా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 40 సం॥లుగా టైలరింగ్ రంగంలో అనుభవం కల్గిన
సందీప్ టైలర్స్ sundeep TAILORS
1st Floor, Nani Complex M.G. Road, Vizianagaram
Suit Specialist / 9912562084, 7794931836

మాస్టర్: CH. పరదేశి